నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 18, డిసెంబర్ 2023 16 పేజీలు



## తెలంగాణలో ఇందిరమ్మ పాలన వచ్చింది : పొంగులేటి




**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** నవంబర్ 30న జరిగిన ఎన్నికలలో ఇచ్చిన ప్రజాతీర్పులో తెలంగాణలోనే కాంగ్రెస్ పార్టీలోనే అత్యధిక మెజార్టీతో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

2లో...

# భూదాన్ భూముల గుట్టు వీడేనా..?

- కుర్మేడు 247లో అసలేంజరిగింది..!
- బీఆర్ఎస్ అధికార బలంతో రెవెన్యూ రికార్డులే తారుమారు చేసారా..
- బెదిరించి సంతకాలు చేయించుకున్నారంటు కన్నీటిపర్వమైన ఒక రైతు ఆవేదన
- వార్త పునరావృతం అయితే నీ అంతు చూస్తా
- వార్త రిపోర్టర్‌కు రియల్టర్ బెదిరింపులు




**చింతపల్లి ప్రభాతవార్త :** చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్డు హైవే రోడ్డు పరిధి 247 సర్వే నెంబర్‌లో భూదాన్ భూములు ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలతో చేతులు కలిపి గత పాలకులు అధికారంలో ఉండడంతో పలువురు రియల్టర్లు అధికారుల అండదండలతో రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రికార్డులనే తారుమారు చేసారనే ఆరోపణలు కోకొల్లలు.. నాగార్జున సాగర్-హైదరాబాద్ హైవే పై భూములకు అమాంతం రెక్కలు రావడంతో కొందరు రియల్టర్ల ప్రభుత్వ భూములపై కన్ను పడ్డింది. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని అతితక్కువ ధరలకు బాండ్ పేపర్లపై రాసుకొని భూములను కొనుగోలు చేసి గత బీఆర్ఎస్ అధికార పార్టీ మండల నాయకుల అండదండలతో నియోజకవర్గస్థాయి పెద్ద మాజీ ప్రజా ప్రతినిధితో రెవెన్యూ రికార్డులనే తారుమారు చేసి ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొట్టారు.

2వ పేజీలో...

# సన్న బియ్యానికి రెక్కలు

**చండూరు,ప్రభాతవార్త:** ఈ ఏడాది సన్నబియ్యం ధరలు అంచనాకు మించి పెరిగాయి. నాలుగేండ్లలో లేనివిదంగా పైపైకి ఎగబాకుతున్నాయి. ప్రస్తుతం బిపిటి బియ్యం ధర క్వింటా కొత్తవి రూ.5వేలు, పాతవి 5,500 పలుకుతున్నాయి. చిట్టి పొట్టి, చింట్లు రకాలైతే రూ.6,300ల పైనే ఉన్నాయి. గతేడాది ఇదే సమయంలో బిపిటీ బియ్యం కొత్తవి క్వింటా రూ.3,300నుంచి 3,700 వరకు , పాతవి రూ.4వేల నుంచి 4,500వరకుఉన్నాయి.



- క్వింటాకు అదనంగా వెయ్యి పెరిగిన ధరలు
- తగ్గిన సన్నాల సాగు
- వర్షాభావం, నీటివనరులు తగ్గడమే కారణం
- మరో ఏడాదివరకు ఇదే పరిస్థితి

వివరాలు 2లో..




# భూదాన్ భూముల గుట్టు వీడేనా..?



మొదటి పేజీ తరువాయి

1954-1966లో రాజేశ్వర్‌రావు అనే వ్యక్తి తన 6 ఎకరాల 29 గుంటల భూమిని భూదన్ యజ్ఞం బోర్డుకు దారదత్తం చేసాడు. అనంతరం భూదన్ యజ్ఞం బోర్డు కుర్మేడు గ్రామంలోని కొందరు హరిజన రైతులకు సాగు చేసుకొని జీవనం సాగించాలని వారికి ప్రభుత్వ ఆదేశాలతో హక్కులకు కల్పించారు. 2014 తరువాత తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2017లో కొందరు రియల్టర్లు రెవెన్యూ అధికారులకు భారీగా ముడుపులు అందజేసి రికార్డులు సైతం మాయం చేసి పట్టాలు పొంది అక్రమ వెంచర్లకు తెరలేపి ప్లాట్ల క్రయ విక్రయలు చేస్తున్నారు. భూదాన్ భూములు రిజిస్ట్రేషన్ కావని, రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని కోట్ల విలువ చేసే భూములను అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి వారికీ పూర్తి పైకం కూడా చెల్లించకుండా హరిజన రైతులను మోసం చేసారని కన్నీటి పర్వంతో రైతు ప్రభాతవార్తకు తన గోడును వెళ్ళబుచ్చుకున్నారు. గతంలో కొందరు వ్యక్తులు ఈ భూముల్లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకుంటామని వినతిపత్రం కలెక్టర్‌కు చేసుకున్నప్పటికి ఈ సర్వే నెంబర్ భూదాన్ భూములు అని వారి వినతిని తిరస్కరించారాని సమాచారం. తాజాగా ఈ భూములను కాజేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించిన రియల్టర్లు గత బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల అండదండలతో రెవెన్యూ ఆఫీసర్లపై ఒత్తిడి తెచ్చి రిజిస్ట్రేషన్ చేసేందుకు ఆఫీసర్లు ఒకప్పుకోకపోవడంతో రియల్టర్లు తమ పలుకుబడిని ఉపయోగించి ఈ సర్వే నెంబర్ గురించి సీపీసీఎల్‌లో ఎంక్వైరీ చేయించారు. భూదాన్‌భూములు ఉన్నాయని చూపిస్తున్న, వాటికి సంబంధించిన సర్వే నెంబర్ సీసీఎస్‌పి రికార్డుల్లో లేకపోవడంతో పథకం ప్రకారం అక్కడి నుంచి నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్ తెప్పించారు. దీని ఆధారంగా ఫైల్‌ను చింతపల్లి తహసిల్దార్ ఆఫీస్ నుంచి కలెక్టర్‌కు పంపించారు. సీసీఎల నుంచి ఎన్‌ఓసీ ఉండడంతో 247 సర్వే నెంబర్‌లో రిజిస్ట్రేషన్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో ప్రస్తుతం ఆ భూముల్లో రియల్టర్లు భారీ స్థాయిలో డీటీసీపీ పర్మిషన్‌లతో వెంచర్లు వేసి క్రయవిక్రయలు చేస్తూ కట్టడాలు నిర్మిస్తున్నారు.

### విలేకరుకు బెదిరింపు కాల్స్

ఇట్టి శీర్షికపై మళ్ళీ వార్తలు పునరావృతం చేస్తే నీ అంతు చూస్తాం, గ్రామంలో ఎలా తిరుగుతావంటు వెంచర్ నిర్వాహకులు, కొందరు బీఆర్ఎస్ గుండాలు వార్త ప్రతినిధిని భయ భ్రాంతులకు గురి చేస్తూ నీ పేరు రాసి నా పెళ్ళాం పిల్లలు నీ ఇంటి ముందు మందు తాగి చస్తాం అంటూ కాల్స్ చేస్తూ, కొందరు బిఆర్ఎస్ గుండాలతో విలేకరిని బెదిరింపులకు గురిచేస్తున్నారు. మేము మా దేవరకొండ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అధికారంలో లేకపోయినప్పటికీ మాది పెద్ద నయిమ్ బ్యాచ్ మిమ్మల్ని చంపి చీల్చి చెండాడుతాం మమల్ని ఆపేదేవరు అని, నిన్ను కాపాడేదేవరో చూసుకుందాం అంటూ వెంచర్ నిర్వాహకుడు విలేకరుకు బెదిరింపులకు గురిచేస్తున్నాడు.

### మోసపోయిన రైతు జక్కుల నర్సింహా

2016లో నా వద్ద హస్తినాపురానికి చెందిన ఒక రియల్టర్ నా ఇంట్లో ఆడ పిల్ల పెళ్లి చేయడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి నీకు ప్రభుత్వం కేటాయించిన భూదాన్ భూమిని నాకు నలబై లక్షలు విక్రహిస్తే నీబిడ్డ పెళ్లికి అవసరమైతేయని మాయమాటలు చెప్పి కేవలం 5 లక్షలు మాత్రమే చెల్లించి, పది లక్షలు చెక్కు రూపంలో ఇచ్చి మాయమాటలు చెప్పి, చెక్కులో తప్పుగా సిగ్నేచర్ చేసి మోసం చేశారు. ఇదేమిటని అడగగా రిజిస్ట్రేషన్ అవ్వగానే మొత్తం మూల్యాన్ని చెల్లిస్తామని నమ్మబలికి దేవరకొండ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొని, ఎవడురా నువ్వు నీ ల్యాండ్ భూదాన్ భూమి రిజిస్ట్రేషన్ కాదంట నీకు పైసలైవ్వాము ఏం చేసుకుంటావో చేసుకో అంటూ నన్ను తన్నితరిమేసారు. ఎవరికి చెప్పుకున్న, పోలీస్‌లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. తన భూమిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే రైట్ హ్యాండ్‌ని అంటూ ఒక వ్యక్తి కొనులోగు చేసాదని, నా అమౌంట్ చెల్లించాలంటూ మోర పెట్టుకున్న అధికార బలంతో పోలీసులతో కొట్టించి భయభ్రాంతులకు గురిచేసారని రైతు ఆవేదన వ్యక్తం చేసాడు. నా భార్య, బిడ్డలను చంపుతామంటూ బెదిరిస్తూ ఇప్పుడు మా వద్ద నుండి దేవరకొండ ఎమ్మెల్యే అనుచరుడు ల్యాండ్ కొనుగోలు చేసాడు. ల్యాండ్ పై వెళ్తే నిన్ను చంపేస్తారని, పైసలు కావాలా ప్రాణం కావాలా అంటూ అసభ్యకరపదచులనతో నన్ను దుశించి పోలీస్‌లతో కొట్టించి, నన్ను తన్ని తరీమెసారన్నాడు. జిల్లా అధికారులు స్పందించి నా భూమికి తగిన పరితోషికం ఇప్పించి, నన్ను భయభ్రాంతులకు గురిచేసి, అక్రమాలకు పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి, నాకు న్యాయం చేయాలన్నారు.



ఇలాంటి భూముల్లో ప్రజలు ప్లాట్లను క్రయ విక్రయలు జరిపి మోసపోవద్దని పలువురు సూచిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి భూదాన్ భూములలో అక్రమ వెంచర్లను తొలగించి ప్రభుత్వ ఖజానాకు గండికొట్టకుండా రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

# తెలంగాణలో ఇందిరమ్మ పాలన వచ్చింది : పొంగులేటి





మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఆదివారం నకిరేకల్ శాసనసభ్యులుగా గెలుపొందిన వేముల వీరేశం గారి విజయోత్సవ ర్యాలీని నకిరేకల్ పట్టనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ప్రజలు ఇచ్చిన ప్రతిఫలం అందిస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎకస్ పార్టీని ప్రజలు తిరస్కరిస్తే అసెంబ్లీలో తట్టుకోలేకపోతున్నారని, జరిగిన ఎన్నికలలో అధికారం అడ్డుపెట్టుకుని అనేక రకాలుగా కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను, చిత్రహింసలు పెట్టినా ఒక్క అడుగుకూడా వెనకకు వేయకుండా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని వారు అన్నారు. కేవలం 10 రోజుల్లోనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతీవారికి అండగా ఉంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం పరాపిలనలో ప్రజలు ఇబ్బందులు ఎంత పడ్డారో, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 06 గ్యారంటీలలో భాగంగా 02 గ్యారంటీలను అందించామని గుర్తు చేశారు. గవర్నర్ సందేశంకు కృతజ్ఞత సభలో ఇంకా అధికారంలోనే ఉన్నామనే విర్రవీగుతూ ఉన్నారు బిఆర శ్రీకస్ నాయకులని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో చెప్పిన ప్రతి అంశాన్ని అమలు చేస్తూ పాలకులుగా కాకుండా సేవకులుగా ప్రజలకు సేవలందిస్తామనిహామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో లేకుండా చుట్టూ ముళ్ళకంప వేసుకుని వారి కష్టసుఖాలను గమనించని గత ప్రభుతకావనికి విరుద్ధంగా అధికరాంలోకి వచ్చిన మరుక్షణమే ఆ కంచెలను తీసేసి ఇది ప్రజాప్రభుత్వమని తేల్చిచెప్పామని ఇది ప్రజాప్రభుత్వమని అన్నారు. బిఆర్‌శ్రీస్ వేస్తున్నత రంకెలకు సమాధానం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ అంశంపై ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించినట్లు తెలిపారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడమే కాకుండా ధరణి పేరుతో లక్షల కోట్ల దోపిడి చేశారని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి సామాన్య ప్రజలకు కూడా అండగా ఉంటామని ఘంటాపదంగా చెప్పారు.

దాదాపు 76 శాతం ఓట్లతో పూర్తి మెజార్టీ ఇచ్చి గెలిపించిన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంకు అండగా ఉన్న ప్రజలకు ఆయన కోరికపై ఈ సంక్రాంతిలోపే ఇందిరమ ఇళ్ళను మంజూరు చేస్తామని అన్నారు. అందిర ఆలోచనలతో అద్భుతమైన పాలనను అందిస్తామని హామీ ఇచ్చారు.

### ప్రజలకు సేవకుడిగా ఉంటా - వేముల

ఎన్నికల సమయంలో ప్రచార సమయంలో తనపై అనేక అభియోగాలు మ్వోబడినప్పటికీ ప్రజలు తమ ఆశీర్వాదాలను అమూల్యమైన ఓట్ల రూపంలో అందించి తనపై ఉంచిన నమ్మకాన్ని వారి సేవకునిగా ఉండి తీర్చుకుంటానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రజలకు ముళ్ళు కుచ్చుకుంటే తన నోటితో తీసేందుకైనా సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. నకిరేకల్ పట్టణంలో రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి పరుస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా సాగుతున్న నేపథ్యంలో ఇక్కడ కూడా ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన కోరారు. అధికారులు అంతా సమన్వయంతో కలిసి పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. మన ప్రాంతంలో ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇండ్లను మంజూరు చేయాలని ఆలయన మంత్రులను కోరారు. తన ఆహ్వానాన్ని మన్నించి నకిరేకల్‌కు విచ్చేసిన మంత్రులు నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటి ఛైర్మన్ నేతి విద్యాసాగర్, టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ధైద రవీందర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజి ఛైర్మన్ పూజర్ల శంభయ్య, నకిరేకల్ మండల ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవి-గంగాధర్, నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య, కేలేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సన్న బియ్యానికి రెక్కలు

మొదటి పేజీ తరువాయి

ధరలు క్వింటాకు ఒకేసారి వెయ్యికిపైనే అదనంగా పెరగాయి. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల లేకపోవడంతో, నీటి వనరుల సరిపడా లేకపోవడంతో సన్నాల సాగు తగ్గింది. నల్లగొండగ జిల్లాలో 3.20 లక్షల ఎకరాల నుంవి1.73 లక్షల ఎకరాలకు పడిపోయింది. ఇక యాసంగిలో సన్నాల సాగు అంతగా ఉండదు. మళ్లీ వానాకాలం వరకు గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదు. ఈ నేపథ్యంలో కొంతమంది ముందస్తుగా బియ్యం కొనిపెట్టుకున్నట్లు తెలుస్తోంది.

# 19న కట్టంగూర్‌లో శివస్వాముల మండలపూజ

### ఎమ్మెల్యే వీరేశాన్ని ఆహ్వానించిన ఆలయ కమిటీ

*కట్టంగూర్, డిసెంబర్ 17,ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కట్టంగూర్‌లో ఈనెల 19వతేదీ మంగళవారం రోజున శ్రీఉమా నాగలింగేశ్వరశివాంజనేయస్వామి దేవస్థానంలో శివస్వాముల మండల పూజా మహోత్సవానికి ఆలయ కమిటీ వారు సిద్ధం చేశారు.ప్రతి ఏటా నిర్వహించే మాదిరిగానే ఈ ఏడాది కూడా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు ఆదివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశాన్ని ఆలయ కమిటీ వారు కలిసి 19న జరిగే శివస్వాముల మండల పూజా మహోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు యర్కల శ్రీనివాస్‌గురుస్వామి మాట్లాడుతూ శివ స్వాముల మండల పూజా మహోత్సవానికి మాలధారణ భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారి సేవకు పాత్రులు కావాలని కోరారు. ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరుకావాలని కోరారు. ఎమ్మెల్యే వీరేశానికి ఆహ్వానాన్ని అందజేసిన కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మిట్టపల్లి బాలనర్సయ్య ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు



మిట్టపల్లి శివశంకర్,ఆలయ కమిటీ అధ్యక్షులు,ఎరుకల శ్రీనివాస్ గురుస్వామి, గుండు ఉపేందర్‌స్వామి, పల్సరాజుగౌడ్ స్వామి, చింతల బాల నర్సింహస్వామి, పల్స సైదులుగౌడ్, ఊట్కూరు సైదులు స్వామి, మైనం సైదులు స్వామి, నడిగోటి యాదయ్యస్వామి, పోలగోని శంకర్‌గౌడ్‌స్వామి, గడ్డం విజయ స్వామి, చిత్రం వీరస్వామి, ఎర్ర ప్రసాద్ స్వామిపాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

### ...క్షయవాధి నిపుణులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి

*చండూరు,17డిసెంబర్,ప్రభాతవార్త:*

చలికాలంలో చల్లనివాతావరణంతోపాటు జబ్బులు పొంచి ఉంటాని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా క్షయవాధి నిపుణులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు,గర్భిణీలు, బాలింతలు చలికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని, దీంతో శ్వాసకోశ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చలికాలంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని,ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు , అస్తమా రోగులు చల్లగాలిలో మంచుపట్టిన సమయంలో బయటకు తిరగవద్దని, అంతేకాకుండా ఏసి,కూలర్ వాడవద్దని తెలిపారు. తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని, జ్వరం ,ఫ్లూ వంటివి



వచ్చినప్పుడు అశ్రద్ధ చేయకుండా సమీపంలోని వైద్యులను సంప్రదించాలని ,వారి సూచనలను పాటించాలని కోరారు. చలికాలంలో కాచి చల్లార్చిన నీరు, వేడి ఆహారం తీసుకోవాలని , పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి చలి ప్రభావం ఎక్కువగా ఉంటుందని, బిపి, షుగర్, స్థూలకాయం,పక్షవాతం తదితర జబ్బులు ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. వాతావరణ పరిస్థితులకు తగట్టుగా తగిన జాగ్రత్తలు తీసు కుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.

# పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పల్‌రెడ్డి పౌండేషన్ కృషి

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 17:*

గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పల్‌రెడ్డి పౌండేషన్ కృషి చేస్తుందని పౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ పల్‌రెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. అదివారం హాలియాలో పల్‌టెక్, పల్‌రెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో డిసెంబర్ నెల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతో పాటు వారి యొక్క విద్యాభివృద్ధికి నోట్‌బుక్స్, లాబ్‌లెస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈవిద్యా సంవత్సరం మొదటి నుంచి విద్యార్థుల ప్రగతిని చర్చించి అభ్యాసకులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈనెలలో జరిగిన తెలుగు పరీక్ష ఫతితాలపై సమీక్ష జరపి విద్యార్థుల యొక్క విద్యా విలువలు పెంచడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కోఅర్డినేటర్స్ పి.రమేష్‌రెడ్డి, పి.సునీత, ఎండి రిజ్వాన్‌బాబా,



మేదరి శేఖర్, టి.నర్సింహా, అంజి, వివిధ మండలాల అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసిన నాయకులు

చిట్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త: చిట్యాట మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హైద్రాబాద్‌లో నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరశంను కలిశారు. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత మొదటిసారి కలిసి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ బోడ స్వామి, మారగోని ఆంజనేయులు, బోడ శ్రీనివాస్, మేడి నరేష్, కుక్కల మోహన్, దాసరి వెంకన్న, గంగారపు గణేష్, కొసనం అశోక్ తదితరులు ఉన్నారు.



# అయ్యప్ప మహాపడి పూజ మహోత్సవం

*గుర్రంపోడ్, డిసెంబర్ 17,ప్రభాతవార్త:*



మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో శ్రీబాలెం జైహింద్ రెడ్డి కుమారుడు రవీందర్‌రెడ్డి అయ్యప్ప మహాపడి పూజను నూతన గృహంలో పూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి పడిపూజ కార్యక్రమం గ్రామ పురోహితులు సత్యనారాయణ శర్మ మరియు హైద్రాబాద్ నుంచి వచ్చిన మణికంఠ సన్నిధానం గురుస్వామి పసునూరి వంశీ కశ్యప్ ఆధ్వర్యంలో అయ్యప్ప పల్లకి సేవ జరిగింది. ఇట్టి కార్యక్రమానికి హైద్రాబాద్ మణికంఠ భజన బృందము వినోద్ స్వామిచేత భజన నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

*డిండి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



వెనకబడ్డ గిరిజన ప్రాంతం అయినా దేవరకొండలో లంబాడీ తల్లులు పుట్టిన పిల్లలకు సాధలేక ఆడ పిల్లలను అమ్ముకున్న ఘటనలు ఎన్నో జరిగాయని, అలాంటి ప్రాంతం నుంచి ఎంపికైన గిరిజన బిడ్డ నేనావత్ బాలు నాయక్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని లంబాడీల ఐక్య వేదిక దేవరకొండ నియోజకవర్గం కో ఆర్డినేటర్ బాలకృష్ణ నాయక్,లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మితిరుపతినాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం వారు డిండిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతంలో యువతీ యువకులు దాదాపుగా లక్ష పదివేల మంది నిరుద్యోగులు వున్నారని, వారు హైదరాబాద్ వంటి నగరాలకు వలస వెళ్లి ఆటోలు నడుపుతూ డ్రైవర్లుగా, సెక్యూరిటీ గార్డులుగా బతుకు జీవనాన్ని గడుపుతూ కాలం వెళ్ళదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ప్రాంతం నుంచి ఎంపికైన నేనావత్ బాలునాయక్ రాష్ట్రమంత్రి వర్గంలో చోటు కల్పించి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో జిల్లా ఇన్‌చార్జి కొర్ర నాగరాజునాయక్, చందంపేట మండల కోఆర్డినేటర్ శుభాష్‌నాయక్, కేతావత్ శేఖర్,అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో విద్యార్థులకు బెల్టుల ప్రధానం


*చండూరు,17డిసెంబర్,ప్రభాతవార్త:*



స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో ఆదివారం తైక్వాండో బెల్టు టెస్టుల ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేశారు. చీఫ్ ఎగ్జామినర్‌గా జిల్లా తైక్వాండో అధ్యక్షులు నాగిళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి చింత అనిల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్యఅతిథిలుగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, కౌన్సిలర్ కోడి వెంకన్న, ఆర్ఎంపిల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు , చండూరు మున్సిపాలిటీ వాకర్స్‌కమిటి అధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నరసింహ, మండల కాంగ్రెస్ నాయకులు ఐతరాజు మల్లేష్ విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలలో గెలిచి తల్లిదండ్రులకు ,సొంత ఊరుకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు.ఎల్లో బెల్టు పొందిన విద్యార్థులు గౌతమ్‌తేజ్, పద్మభూషణ్,సాత్విక్, రెడ్‌బెల్ట్ సీజన్ వెంకటసాయి, గౌతమ్, రేయాన్, రెడ్‌వన్ అన్వి,సహస్ర,వర్తిక్‌రెడ్డిలు పొందగా,బ్లూబెల్ట్ మణికంఠ, అభినవ్, వర్షిని, మేఘన, రోహిత్‌రెడ్డిలు పొందారు.

# వివాహమహోత్సవంలో పాల్గొన్న జెడ్పీటిసి

*నాంపల్లి,17డిసెంబర్,ప్రభాతవార్త:*



నాంపల్లి మండల కేంద్రంలోని నక్క సునంద ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన బిరుదోజు యాదమ్మ-రవీంద్రచారి కూతురు పూజ వివాహ మహోత్సవం కార్యక్రమంలో నాంపల్లి జెడ్పీటిసి ఏవి రెడ్డి, వైస్ ఎంపిపి పానగంటి రజిత వెంకన్న గౌడ్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట త్రివేణి సంగమం చైర్మన్ వివిద శేఖర్, కస్తూరి గోవర్ధన్, యాదయ్య, చత్రపతి, కామిశెట్టి శివ, శంకర్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు చర్యలు చేపట్టాలి

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:*



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తమ మెనిఫెస్టోలో ప్రకటిచిన విధంగా కార్మిక హక్కుల రక్షణకు, సంక్షేమ పథకాల అమలుకు వెంటనే చర్యలు చేపట్టాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కోరారు. ఆదివారం సిఐటియు నల్లగొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా వీరారెడ్డి మాట్లా డుతూ గత ప్రభుత్వం కార్మికులు సమ్మెలు చేసిన సందర్భంలో నియంతృ త్వంగా అణిచివేసిందని అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడిన ప్రజానికానికి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి మంత్రి వర్గానికి సిఐటియు అభి నందనలు తెలియజేస్తుందని అన్నారు. హమాలీలకు ట్రన్స్‌పోర్టు కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి రద్దు చేసిన సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976ను పునరుద్ధరించి కాపాడాలని మెడికల్ సేల్స్ ప్రమోషన్ రిప్రజెంటీటివ్ డిసెంబర్ 20నచేపట్టిన ఒకరోజు సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సమ్మెకు ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కానుగు లింగస్వామి, మల్లు గౌతమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బస్సును పునరుద్దరించాలి

... పగిళ్ల భిక్షం

*చండూరు/గట్టుప్పల,17డిసెంబర్,ప్రభాతవార్త:*



గట్టుప్పలనుండి దిల్‌సుఖ్ నగర్‌కు మెట్రో బస్సును పునరుద్దరించాలని బిఆర్ఎస్ మండల కార్మిక సంఘం అధ్యక్షుడు పగిళ్ల భిక్షం కోరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు ఐదు నెలలనుంచి దిల్‌సుఖ్‌నగర్ నుంచి గట్టుప్పల వరకు నాలుగు ట్రిప్పులు మెట్రో బస్సును నడిపేవారని ,గత ఐదు రోజులుగా అకారణంగా మెట్రో బస్సును రద్దుచేయడం వల్ల మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వివిద పనుల నిమిత్తం హైద్రాబాద్ కు వెళ్లాలంటే తగిన రవాణా సౌకర్యం లేక గట్టుప్పల మండలం లోని వివిద గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అతక్షణమే అధికారులు స్పందించి బస్సును పునరుద్దరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారని అన్నారు.

# వికసిత భారత్ సంకల్ప యాత్ర

*గుర్రంపోడ్, డిసెంబర్ 17,ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వ వికసిత భారత్ సంకల్ప యాత్ర దేశంలోని అన్ని జిల్లాలో, అన్ని గ్రామ పంచాయతీలు మరియు పట్టణ స్థానిక సంస్థలలో ప్రారం భించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ యాత్ర 16డిసెంబర్ 2023 నుండి ప్రారంభం అవుతుంది. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో రాష్ట్ర ప్రభుత్వ శాఖల సహకారంతో నాగార్జునసాగర్ నియోజక వర్గం గుర్రంపోడ్ మండలం సమాలోనిబావి గ్రామంపచాయతీలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నాగార్జున సాగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జి కంకణాల నివేదితరెడ్డి విచ్చేశారు. వారు మాట్లాడుతూ వ్యవసాయ ఆరోగ్య శిభిరం, కొత్త ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లు ఆయుష్మాన్ భారత్ మొదలగు అంశాలపై ప్రచారం మరియు అప్లికేషన్‌ల స్వీకరణ జరుగుతున్నది. అందరూ వినియోగించు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడ్ మండల చమలోని బావిబూత్ నెంబర్ 13 బ్యాంకు మేనేజర్ సురేందర్‌బాబు మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్, మండల ఉపాధ్యక్షులు ముసుగు పృధ్వీ, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పోలే మహేష్ బూత్ అధ్యక్షులు ముడుసు శ్రీనివాస్ మరియు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు ఆశ వర్కర్లు భారత్ గ్యాస్ ఏజెన్సీ వారు ఇటికల నగేష్,మట్టిపెల్లి నగేష్, తిరందాసు ఆంజనేయులు, చెన్నోజు యాదయ్య, చిన్నోజు శివయ్య, ముడుసు లింగస్వామి, మూడుసు నాగరాజు ముడుసు గణేష్, మైలారపు సైదులు, మల్లేష్, పన్నాల ఆంజనేయులు, మేకల సతీష్, మేకల కుమార్, చెన్నోజు స్వాతి, మంజుల, కుడికిల్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*చిట్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త:*

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రవి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ ఈపెట్టి కేసులలో పట్టబడిన వారు తక్కువ పెనార్టీతో తొలగించుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు చిట్యాల పోలీస్ స్టేషన్‌లోగాని 8247731799, 9966658908 సెల్ నెంబర్‌లను సంప్రదించాలని తెలిపారు.

# గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి

*బీబీనగర్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



బీబీనగర్ గ్రామ పంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుడు మడుగుల మల్లేశం అనారోగ్యంతో బాదపడుతూ మృతి చెందాడు. అంత్యక్రియలు జరుపుటకు డబ్బులు లేని పరిస్థితుల్లో ఆ కుటుంబం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్‌ను ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల వర్కింగ్ ప్రసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి అన్నారు. మేజర్ పంచాయతీ అయినందున గ్రామ పంచాయతీ నుంచి తక్షణ సహాయం కింద రూ.20 వేలు అందించాలని డిమాండ్ చేశారు. సంతాపం తెలిపిన వారిలో రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బెందల భిక్షం, గడ్డం ఈశ్వరయ్య, సిద్దంకి యాదగిరి, రాములు, నాంపల్లి భాస్కర్, యాదగిరి, బాలయ్య, నరసమ్మ, సుధాకర్, రవి, యాదగిరి, స్వామి, బాలరాజు, సిలివేరు రమేష్, సాయిలు, అండాలు తదితరులున్నారు.

# పలువురి పరామర్శ

*చిట్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త:*



మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం గ్రామానికి చెందిన యంఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు రుద్రారం లింగస్వామి తండ్రి పాపయ్య మృతి చెందడంతో పలువురు నాయకులు లింగస్వామిని పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి పోకాల దేవదాస్, ఎడ్ల మహాలింగం, శివనేనిగూడెం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సిపిఎం, సిపిఐ నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, బొడిగే శ్రవణ్, జిల్లా సత్యం, ఎంఆర్‌పిఎస్ నాయకులు చేకూరి గణేష్, మేడి శంకర్, గంగాపురం లింగస్వామి, రుద్రారం రఘు,రవీందర్, శ్రీకాంత్, నవీన్,శ్రీధర్, వంశీ, శివ,రాజు, శంకర్, సుఖేందర్, ఎండి యూసుఫ్, రాజశేఖర్, నక్షత్, మహేష్, తదితరులు ఉన్నారు.

# మునుగోడు అభివృద్ధికి పాటుపడాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి జహాంగీర్


*చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

మునుగోడు నియోజవకర్గంలోని పలు గ్రామాల అభివృద్ధి కోసం అఖిలపక్ష పార్టీలతో సమావేశపర్చి అభివృద్ధిపై సమీక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ కోరారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో బూర్గు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కార్యదర్శివర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా అనేక గ్రామాలు స్థానిక సమస్యలకు నిలయాలుగా మారాయని, గత పాలకులు వాటి అభివృద్ధిని వమర్చిపోయారన్నారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, గ్రామాల్లో మౌళిక సదుపాయాలు దూరమయ్యాయన్నారు. నియొకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, ఎండి.పాషా, బండారు నర్సింహా, గడ్డం వెంకటేశం, చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, రాగిరి కిష్టయ్య తదితరులున్నారు.



# వైభవంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మండలపూజ మహోత్సవం

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలోని రామగిరి హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం అత్యంత భక్తి శ్రద్దలతో మండల పూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మూలవిరాట్లకు పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు అయ్యప్ప శరణు ఘోజతో భక్తులు భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఆలయ చైర్మన్ కొలనుపాక రవికుమార్, జగిని వెంకన్న, నోమలు శ్యామ్ గురు స్వామి అశోక్ గురుస్వామి, యామ దయాకర్ వేలాది మందిగా భక్తులు పాల్గొన్నారు.

# చిన్న నాటి మిత్రుడికి ఆర్థిక సహాయం అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

చిన్ననాటి మిత్రుడు నాతి వెంకటేశంగౌడ్ మృతి చెందడం పట్ల ఎస్సెస్సీ 1995-96 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమవంతు సహాయంగా సమ కూరి ్చన రూ.30 వేల నగదును మృతుని కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన అనంతరం సమకూర్చిన రూ.30 వేల నగదును ఆ కుటుంబానికి అంద జేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గజవెల్లి వెంకటేశ్వర్లు గుప్తా, ఎదటి తిరుమలేష్, మునీర్, జి.శ్రీనివాసులు, కొండోజు వెంకటేశం, ఓర్సు వెంకటేశం, శేఖర్, శ్రీను, రాములు, రాంబాబు, కె.వెంకటేశం తదితరులున్నారు.



## స్కావెంజర్ పోస్టులను వెంటనే నింపాలి

అనంతగిరి, డిసెంబర్ 16 (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలలోల స్కావెంజర్ పోస్టులను వెంటనే నింపాలని ఎస్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచే భాద్యతను గ్రామ పంచాయితీలకు, మున్సిపాలిటీలకు అప్పగించడం సరైన ఫలితాలను ఇవ్వ లేదని, పాఠశాలలు, బాత్రూమ్‌లు అపరిశుభ్ర వాతావరణం, దుర్గంధ పూరి తంగా ఉండి విద్యార్థులు ఉపయోగించుకునే పరిస్థితులు లేవని, తక్షణమే స్కావెంజర్లను నియమించి విద్యార్థులు ఉపాధ్యాయులకు అసౌకర్యం కలగకుండా చూడాలని మండల కేంద్రంలో విలేకరులతో మాటా్లడుతూ నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్టీయు అనంతగిరి మండల అధ్యక్ష, కార్యదర్శులు సాదె సురేష్, వాసంశెట్టి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## రాఘవాపురం వాసికి ఉస్మానియా డాక్టరేట్

బీబీనగర్, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)





బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన శశికళ ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డి డాక్టరేట్ ను అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగం హెచ్‌ఓడి డా॥ఆర్.చంద్రు మార్గదర్శకత్వంలో భారతదేశంలో సంక్షేమ రాజ్య రాజకీయాలు తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితులపై పరిశోధన చేసిన నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్‌డి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు శశికళను అభినందించారు.

## బిఆర్ఎస్ నాయకులు మీసాల పాండు మృతి

బీబీనగర్, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)




బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి మీసాల పాండు ఆదివారం సాయంత్రం గుండెపోటుకు గురై మృతి చెందారు. ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుకు గురి కావడంతో చికిత్స నిమిత్తం ఉప్పల్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. మృతుడు బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. మృతుని భార్య పావని, నాలుగు సం.రాల బాబు ఉన్నారు. ఆయన మృతి పట్ల పలువురు బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## నేడు స్వామి వారి కళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)




సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భాన్ని పురస్కరించుకుని చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం ఆర్చి వద్ద కొలువై ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో సోమవారం స్వామి అమ్మవారి దివ్య కళ్యాణోత్సవం ఆలయ ఆవరణలోని కళ్యాణ మండపంలో నిర్వహించబడునని ఆలయ అర్చకులు దౌలతా బాదు వాసుదేవ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి రావాలని ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు అర్చకులు వాసుదేవ శర్మ 9848477645, జయారావు రామకృష్ణ 9849390103 లపై సంప్రదించాలని వారు కోరారు. భక్తులు ఎవరైనా దేవాలయానికి సేవ చేయదలచిన వారు ఆలయానికి ఉదయం 6 గంటల నుండి స్వచ్ఛందంగా రావచ్చని ఆయన తెలిపారు.

# ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

కట్టంగూర్, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)




గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని భాస్కర్లబాయిలో ఆదివారం ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ డిజెబిలిటీస్ సీనియర్ సిటిజన్స్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ,మొబైల్ మెడికేర్ యూనిట్‌ప్రాజెక్ట్ వారు సంయుక్తంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ బ్రాంచ్ సహకారంతో గత రెండు నెలల నుండి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి పర్యవేక్షణలో వివిధ గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. గత ఏడు సంవత్సరాల నుండి జిల్లా చైర్మన్ గారి నేతృత్వంలో అనుభవజ్ఞులైన మేనేజింగ్ కమిటీ సభ్యులతో జిల్లాలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు యువత మెడికల్ క్యాంపు విజయవంతానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా భాస్కర్లబాయిలో ఉన్న సుమారు 58 మంది వృద్ధులకు జనరల్ మెడిసిన్ డాక్టర్ ఆకుల శేఖర్ పర్యవేక్షణలో ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ వారికి బిపి షుగర్ పల్స్ పరీక్షలు చేసి క్యాల్షియం విటమిన్ టాబ్లెట్స్ అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను మాజీ సర్పంచి ఎన్న నర్సిరెడ్డి అభినందించారు. ఈ క్యాంపులో గ్రామ మాజీ విద్యా వాలంటీర్ వెన్న లక్ష్మారెడ్డి, రెడ్ క్రాస్ యూత్ వాలంటీర్ వెన్నమల్ల అంజయ్య, వినయ్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న పూర్వ విద్యార్థులకు సహాయమే లక్ష్యంగా స్వాన్

నార్కట్‌పల్లి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)

నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఎవరైనా ఆపదలో ఉంటే ఆర్థికంగా, సామాజికంగా సహాయ సహకారాలను అందించాలనే లక్ష్యంతో స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్‌పల్లి" స్వాన్ " అనే సంస్థను ఏర్పాటు చేస్తున్నామని సంస్థ వ్యవస్థాపకులు మామిళ్ళ సత్తిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉరుకులు పరుగుల జీవితంలో ఎంతో మంది ఆర్థికంగా సామాజికంగా నష్టపోతున్నారని తాను చదువుకున్న పాఠశాలలోని పూర్వ విద్యార్థులు ఎవరు కూడా ఇలాంటి ఇబ్బందులకు గురికాకుండా తన వంతుగా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో పూర్వ విద్యార్థులందరినీ ఏకం చేసి ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సంస్థలో సభ్యులుగా చేరిన వారికి సాధ్యమైనంత మేరకు ఆర్థిక సహాయం అదేవిధంగా వారి పిల్లల ఉన్నత చదువులకు ఉద్యోగాలకు సంబంధించిన సమాచారం మరే ఇతర సహాయ సహకారాలు కావాలన్నా తన అనుభవంతో కూడిన సలహాలు, సూచనలు అందించనున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులు అందరూ ఒక చోట చేరి తమ ఐక్యతను చాటుకున్నట్లయితే సభ్యుల సమస్యలకు పరిష్కారాలు లభించి ఆ సంఘంలోని సభ్యులందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ నార్కట్‌పల్లిలో చదివిన పూర్వ విద్యార్థులందరూ సంఘంలో చేరి సంఘ అభివృద్ధికి తోడ్పడి తద్వారా వారు కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఐక్యత అభివృద్ధికి చిహ్నంగా ఉంటుందని విద్యార్థులందరూ సంఘంలో ఐక్యంగా ఉన్నప్పుడు వారి అభివృద్ధి సహజంగానే మెరుగుపడుతుందని సూచించారు. కార్యక్రమంలో మెరుగు శ్రవణ్ కుమార్, దామెర నవీన్, ఉదయ్, సంజీవ, జానయ్య, సత్తయ్య, వెంకట్ రెడ్డి, అమరేందర్, నరసింహ, ప్రదీప్, స్వాతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లతో విద్యార్థులలో పోటీతత్వం పెరుగుతుంది

కోదాడరూరల్ డిసెంబర్ 17 (ప్రభాతవార్త)



పాఠశాలస్థాయిలో విద్యార్థుల్లో పోటీతత్వం పెంచేందుకు, వారికి పోటీ పరీక్షలపై అవగాహన పెంచేందుకు టాలెంట్‌టెస్ట్‌లు ఉపయోగపడతాయని కోదాడ పట్టణ సిఐటియు రాము,ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు మేకల శ్రీనివాసరావు,ఎన్ఆర్ఎస్ జూనియర్ కాలేజీ చైర్మన్ వడ్డె రాజేష్‌లు అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కోదాడ పట్టణంలో ఎన్ఆర్ఎస్ జూనియర్ కాలేజీలోటాలెంట్‌టెస్ట్ నిర్వహించారు. ఈటాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను వారు విడుదల చేసి అనంతరం మాట్లాడారు. 10వ తరగతిలో విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ఉంటాయని, వాటిని ఏ విధంగా రాయాలి అనే అంశంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి టాలెంట్‌టెస్ట్‌లు ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేపూరి కొండలు, మామిడిరామారావు, తమ్మనబోయిన నరేష్, మనోహర్‌రెడ్డి, నాగేశ్వరరావు, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేనావత్ శారద మృతి బాధాకరం

... మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,17డిసెంబర్,(ప్రభాతవార్త):

మండలంలోని గన్యాతండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ తల్లి నేనావత్ శారద మృతి బాధాకరం అని బిఆర్ ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు , దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం గన్యానాయక్ తండాలో శారద మృతదేహానికి రవీంద్రకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్ ,మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి,మాజీ ఎంపిపి ఏర్పుల గోవింద్‌యాదవ్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,హింద్ రెడ్డి, రేపాని ఇద్దయ్య, అభిషేక్, వెంకట్‌రెడ్డి, కోటేష్, నర్సింహ నాయక్, ముదిగొండ హరిదాస్, తదితరులు ఉన్నారు.



## మొక్కుతీర్చుకున్న ఎమ్మెల్యే అభిమానులు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)



ఇటీవలి జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరపున నకిరేకల్ శాసన సభ అభ్యర్థిగా తెలంగాణలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం గెలుపువట్ల ఆయన అభిమానులు మండలానికి చెందిన ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన చెర్వుగట్టు ఆలయ మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి, యాదవ సంఘం పెద్ద గొల్ల మేడబోయిన ఐలయ్య యాదవ్‌లు తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి వెళ్లి అక్కడే తమ తలనీలాలను అర్పించి, స్వామిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు.

## సన్నిధానంలో స్వాములకు అన్నదానం

కోదాడ టౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గాలి రమేష్‌నాయుడు బ్రదర్స్ సన్నిధానంలో చిలుకూరు జడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబులు అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత 8 సంవత్సరాలుగా అయ్యప్పలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, సీతారాంసింగ్, గురుస్వామి రంగారావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కోదాడ రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరుణ విద్యార్థినిలనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ప్రేమ, కరుణ, జాలి, దయ గుణాలను కలిగి ఉండాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, అధ్యాపకులు నాగరాజు, నర్సింహారావు, లక్ష్మణ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి గుర్రై ఆవు మృతి

నడిగూడెం డిసెంబర్ 17 ప్రభాతవార్త



మండలంలోని వేణు గోపాల పుర ం గ్రామంలో ఆదివారం విద్యుత్ ఘాతానికి గుర్రై ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు చందా శ్రీను ఆవు వ్యవసా య భూమిలో మేతమేసి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు తగలడంతో విద్యుదా ఘాతానికి గుర్రై ఆవు అక్కడి కక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఆవు విలువ రూ.60వేలు ఉంటుందని బాధితరైతు శ్రీను తెలిపారు. నష్టపరిహారం మంజూరు చేయాలని సర్పంచ్ గంధమల్ల స్వరూ ప వెంకన్న కోరారు. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి పరిహారం మంజూరు చేయించాలని కోరారు.

## బిసి ఐఏఎస్,ఐపిఎస్ ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పించాలి

– విజయ్‌గౌడ్

మునుగోడు డిసెంబర్ 17 ప్రభాతవార్త

బలహీనవర్గాలకు చెందిన ఐఏఎస్,ఐపిఎస్ అధికారులకు తగిన పోస్టులకు ప్రాధాన్యత కల్పిస్తూ ముఖ్యమంత్రి కార్యాలయంలో బిసి ఐఏఎస్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్‌గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.మండలకేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం బిసి ఐఏఎస్‌లకు వారి సామర్థ్యానికి తగ్గ పోస్ట్ ఇవ్వకుండా కేవలం కొన్ని వర్గాలవారికి కీలకమైన పోస్టుల్లో నియమించారని అంతేకాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన రిటైర్డ్ ఐఏఎస్,ఐపిఎస్ అధికారులను సైతం ప్రాధాన్యతగల పోస్టుల్లో,ముఖ్యమంత్రి పేషీలో అధికారులుగా నియమించి తెలంగాణ రాష్ట్రానికి చెందిన బిసి ఐఏఎస్, ఐపిఎస్‌లను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అవమానించారన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిసి ఐఏఎస్‌లకు ప్రాధాన్యతగల పోస్టులతోపాటు ముఖ్యమంత్రి కార్యాలయంలో ఒక బిసి ఐఏఎస్‌ను నియమించాలనివిజ్ఞప్తి చేశారు.

## మండలంలో ధనుర్మాస వేడుకలు

నడిగూడెం డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండలకేంద్రమైన నడిగూడెం,చుట్టు ప్రక్కల గ్రామాల్లో ఆదివారం ధనుర్మాస వేడుకలు ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకోదండ రామస్వామి, వ లు దేవాలయాలల్లో వేకువజామున ప్రారంభమయ్యాయి. సుప్రభాత సేవతో వేడుకలను ప్రారంభించారు.తిరుప్పావైని వేదపండితులు చదివి వినిపించారు.గోదాదేవికి మహిళలు మంగళహారతులు ఇచ్చారు.ఆలయ అర్చకులు వరదాచార్యులు, చక్రధరాచార్యులు ధనుర్మాస ప్రాధాన్యతను తెలియజేశారు. సిరిపురం,రత్నవరం గ్రామాల్లోని కోదండ రామస్వామి ఆలయాల్లో అత్యంత వైభవంగా వేడుకలు జరిగాయి.మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి వేడుకల్లో పాల్గొని గోదాదేవి కృపకు పాత్రులయ్యారు.జనవరి 14 వరకు ధనుర్మాస కార్యక్రమాలు,తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్య క్రమాలు ముగుస్తాయి.

# ఆశయ నిబద్ధతతో పనిచేస్తాం

–సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

మాడ్గులపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

కమ్యూనిస్టులుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజాపోరాటాలు కొనసాగిస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ నుండి 19 స్థానాల్లో పోటీ చేయడం జరిగిందని, ఆశించిన స్థాయిలో ఓట్లు పడకపోయినప్పటికి ప్రజా తీర్పును గౌరవిస్తూ మా పోరాటాలు ఇదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ హామీల అమలు కోసం నిత్యం కొనసాగిస్తామన్నారు. కమ్యూనిస్టులు నిబద్ధతతో, ఉన్నత మైన ఆశయంతో పని చేస్తారన్నారు. ఎన్నికల్లో వచ్చిన ఓట్ల ఆధారంగా పార్టీ కార్యకర్తలు నిరుత్సాహానికి గురవకుండా ప్రజా సమస్యలపై నిత్యం ప్రజల్లో ఉంటూ పనిచేస్తూ ప్రజా ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. తాత్కాలికంగా కమ్యూనిస్టులకు ఓట్లు పడకపోయినప్పటికి భవిష్యత్తులో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజల కోసం ఉన్నత మైన విలువలతో, ఆశయాలతో నిబద్ధతగా పనిచేసే కమ్యూనిస్టులను తప్పని సరిగా గుర్తిస్తారని ఆయన తెలిపారు. మాడ్గులపల్లి మండలంలో ఉన్నటు వంటి సమస్యలపైన మండల కమిటీ సభ్యులు, అన్ని శాఖల పార్టీ సభ్యులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో గత ఎన్నికల్లో పార్టీ సభ్యుల యొక్క పనితీరుపై విశ్లేషించుకుని తద్వారా జరగబోయే పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పార్టీ నిర్మాణం, భవిష్యత్తు కార్యచరణ ప్రజా సమస్యల పరిష్కారానికై ఏ విధంగా పనిచేయాలనే విషయాలపైన చర్చించడం జరిగిందన్నారు. ఈసమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, మండల కమిటీ సభ్యులు, ఇందుగుల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎర్ర కన్నయ్య, జూకూరి నాగయ్య, వతాని శ్రీను, ఊరుగొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## గురప్ప వాగు బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

మునగాల, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామ శివారులో గురప్ప వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ లొడంగి సంజీవ్, మాజీ జడ్పీటీసీ కోల ఉపేందర్‌లు పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనుల గురించి సదరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో గ్రామ ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో సాధ్యమైనంత తొందరలో పూర్తి చేయాలని గ్రామస్తుల తరఫున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోల ఆంజనేయులు, కోట వెంకటేశ్వర్లు, ఆలీ, జిల్లేపల్లి వంశీ, సూపర్‌వైజర్ వీరన్న, నాగరాజు, సంపత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాసంగిలో ఆరుతడి పంటలను సాగు చేయాలి

–మండల వ్యవసాయాధికారి సైదానాయక్

మాడ్గులపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:





యాసంగి సీజన్‌లో నీటి ఎద్దడి నివారణకు రైతులు ఆరుతడి పంటలను తక్కువ నీటితో ఎక్కువ మొత్తంలో సాగు చేయవచ్చునని మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్ తెలిపారు. మాడ్గులపల్లి మండల చెర్వుపల్లి, దాచారం గ్రామాలలో యాసంగిలో రైతులు సాగుచేసి వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నుంచి నవంబర్ మాసంలో వేసిన వేరుశనగ పైరు ప్రస్తుతం పూతదశలో ఉందని చివరిసారిగా అంతరకృషి చేసి హెక్టారుకు 500కిలోల జిప్సంను 5సెంటీమీటర్ల లోతులో మొక్క దగ్గర వేసి మట్టితో ఎగదోసిన అనంతరం నీరుపెట్టాలన్నారు. రైతులు పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి మంచి దిగుబడి సాధించాలన్నారు. మోతాదుకు మించి ఎరువులు పురుగు మందులను వాడవద్దని అలా చేస్తే లాభం కంటే ఎక్కువగా నష్టం కలిగించే అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన రైతులు ప్రస్తుతం మినుము పంటను సాగు చేయవచ్చునని పియు31రకం మినుము విత్తనములు మార్కెట్లో అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ. పార్వతి, రైతులు కృష్ణారెడ్డి, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి : మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



అంసెబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం దామెర గ్రామంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన చౌటుప్పల్, నారాయణపురం మండలాల బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పాటు పడాలన్నారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రుణ మాఫీని నేటి వరకు అమలు చేయలేదన్నారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ నాయకులు పాల్వాయి స్రవంతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, కత్తుల లక్ష్మయ్య, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, నిరంజన్, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, ఢిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, కొత్త పర్వతాలు, వెంకటేశం, జి.వెంకటేశం తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన 6టీవీ విలేకరి పులిగిల్ల స్వామి వివాహానికి మండలానికి చెందిన పలువురు నాయకులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. 6టీవీ రిపోర్టర్ వివాహానికి హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మాజీ సర్పంచ్ సింగం వెంకటేష్, తుర్కపల్లి మండల వార్త రిపోర్టర్ పెండెం రవి, పల్లెపహాడ్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సుగ్రీవ చారి, గురు శ్రీశైలం, గురు మల్లేష్ పాల్గొన్నారు.



# జ్యోతి మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్-2023కి అపూర్వ స్పందన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : గణిత శాస్త్ర దినోత్సవంని పురస్కరించుకొని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయ దానికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా జ్యోతి మ్యాథ మెటిక్స్ టిక్స్ ఒలింపియాడ్- 2023 పేరిట టాలెంట్ టెస్ట్‌ని నిర్వహించారు.4వ తంగతి నుండి 9వ తరగతి వరకు నిర్వహించిన ఈ పరీక్షకి జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాలలకి చెందిన 1951 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావడం జరిగింది. ఈ పరీక్షకి సంబంధించిన ఫలితాలను జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం డిసెంబర్ 22 రోజున ఉదయం 10 గంటలకు విడుదల చేస్తామని అందులో ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపిక చేసి రూ.25 వేలు వరకు నగదు బహుమతులు, మొదటి 50 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందని పాఠశాల డైరెక్టర్ బియ్యల హరి చరణ్‌రావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మౌనికరావు, మౌనికరావు, అజిత, రజిత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా (డిసెంబర్ 22) జాతీయ

## మానస మ్యాథ్స్ టాలెంట్ ఎగ్జామ్‌కు విశేష స్పందన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఆదివారం రోజున శ్రీనివాస్ రామానుజన్ జన్మదినం (డిసెంబర్ 22)ను పురస్కరించుకొని విద్యార్థుల్లో గణితంలో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రతి సంవత్సరం ఎమ్ఎమ్‌టిఎచ్ (మానస మాథ్స్ టాలెంట్ హంట్) ఎగ్జామ్ 2023 పేరుతో పరీక్ష నిర్వహించడం జరుగుతుంది.అలాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించిన ఈ పరీక్షకు అపూర్వ స్పందనతో జగిత్యాల జిల్లాలోని నలుమూలల గల వివిధ పాఠశాలల నుండి 4 నుండి 9 వ తరగతి 2212 విద్యార్థులు పరీక్షకు హాజరవ్వడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు తెలియజేశారు.ఈ పరీక్షకు సంబంధించిన ఫలితాలను డిసెంబర్ 22న మధ్యాహ్నం 1.30 గంటలకు విడుదల చేస్తామని అందులో ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపిక చేసి రూ.25 వేలు వరకు నగదు బహుమతులను మొదటి 50 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుతోందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు,హరిచరణ్‌రావు, మౌనికరావులు,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



1991-92 సంవత్సరంలో సింగరేణి పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం సింగరేణి సెక్టార్ 3 పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలో రెండు సెక్షన్లుగా ఉన్న విద్యార్థులు అందరూ కలిసి ఒక తాటిపైకి వచ్చి తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. చదువుకునే రోజుల్లో వారి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 10వ తరగతి పూర్తయిన తరువాత ఎవరెవరు ఎక్కడ చదివారు, ఏ స్థాయిలో స్థిరపడ్డారనే విషయాలపై చర్చించుకున్నారు. 1992వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు అందరూ మంచి ఉన్నత స్థాయిలో స్థిరపడటం చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు ప్రశంసించారు. విద్యార్థులందరినీ ఒకతాటిపైకి తీసుకు రావడంలో కృషి చేసిన కనుక స్వామి, కృష్ణ కిషోర్, వినోద్ రెడ్డిలను పూర్వ విద్యార్థులు అభినందించారు. 1992వ బ్యాచ్‌కు చెందిన 60 మంది విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, సుగుణ కుమారి, ప్రసన్న కుమారి, సంతోష్ కుమార్, రాజేశం, సిహెచ్.రాజేశ్వర్ రావు, కనకయ్యలతోపాటు పూర్వ విద్యార్థులు రమణ, శశిధర్, సతీష్, లక్ష్మినారాయణ, సిఎం చంద్రమౌళి, రాకేష్, అవోక్, రాజబాబు, కల్యాణ్, వరుశ రాములు, గంగాధర్, యూసుఫ్, ప్రభాకర్ దేవి, వరప్రసాద్, ధనరాజ్, జల్లి శంకర్, గణేష్, వెంకటేశ్వర్లు, కళ, రమ, సుశీల, అన్నపూర్ణ, మల్లీశ్వరీ, పద్మలత, శ్రీలత, ఫణికుమారి, సుజాత, మనమ్మ, శోభారాణి, సంగీత లక్ష్మి తదితరులున్నారు.

## ఆడెపు శోభ దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్సీ కవిత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కోరుట్ల వాస్తవ్యులు ఆడెపు అశోక్ సతీమణి ఆడెపు శోభ దశదిన కర్మ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరై వారిచిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కవిత వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్ల శివశంకర్,హైదరాబాద్ పద్మశాలి సంఘం యూత్ అధ్యక్షుడు గుర్రం శ్రావణ,నాయకుడు జిల్లా నరేంధర్,తదితరులు ఉన్నారు.ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇటీవల ఆడెపు శోభ మరణించారు.



## మోతె ఏకలవ్య ఎరుకల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :





జగిత్యాల మండలం మోతె గ్రామ ఏకలవ్య ఎరుకల సంఘ బాధ్యులను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షులుగా దాసరి పోచయ్య (ఎల్ఐసి), ఉపాధ్యక్షులుగా తెనుగు రాములు,ప్రధాన కార్యదర్శిగా మొగిలి గంగాధర్,సహాయ కార్యదర్శిగా దాసరి కిషన్,గౌరవ అధ్యక్షులుగా శ్రీరామ్,భగవంతం,కోశాధికారిగా ఎడి లక్ష్మికాంతం,సహాయ కోశాధికారిగా డి.మీనయ్య,కార్యనిర్వాహక సభ్యులుగా కండ్లే పోచయ్య,నుంతాన్ పోచయ్య,శ్రీరామ్ రాజయ్య,తెనుగు చిన్న ఎల్లయ్య,(పోస్టు) పాలకుర్తి నారాయణ,కండ్లె శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## చెస్ టోర్నమెంట్ జోనల్ స్థాయిలో గెలుపొందిన కార్తీక్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన 8వ తరగతి ఎమ్.కార్తీక్ డిసెంబర్ 17 ఆదివారం కరీంనగర్‌లోని జీనియస్ చెస్ 17 అకాడమీలో జరిగిన అండర్ 14 ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి చెస్ టోర్నమెంట్‌లో గెలుపొంది డిసెంబర్ 18న మంచిర్యాలలో జరిగే 67వ రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ చెస్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యల హరిచరణ్‌రావు,విద్యార్థి కార్తీక్‌ని అభినందించి రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జగిత్యాల ఆల్ఫోర్స్ కళాశాల విద్యార్థిని మదీహా నసీర్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు చెందిన రెండవ సంవత్సరం విద్యార్థిని మదీహా నసీర్ హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో 16వ తేదినా జరిగిన 67 ఎస్‌జిఎఫ్ తెలంగాణ స్టేట్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ అండర్ 19 పోటీల్లో బంగారు పథకం సాధించి జనవరి మొదటి వారంలో మధ్యప్రదేశ్ భూపాల్‌లో జరగ బోయే జాతీయస్థాయి పోట ీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యంకు ఎంపికైంది.ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి,విద్యార్థినికి అభినందించారు.

## మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ కార్యవర్గం ఎన్నిక

చందుర్తి, ప్రభాతవార్త. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో గల శ్రీ మోహినికుంట మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా నక్క గంగాధర్, గౌరవ అధ్యక్షులుగా సర్పంచ్ రాపల్లి గంగాధర్, ఉప సర్పంచ్ శ్రీనివాస రెడ్డిలు, ఉపాధ్యక్షులుగా ఇల్లంతకుంట దేవేందర్, గణేష్, ప్రధాన సలహాదారులుగా చింతకుంట గంగాధర్, పెరుక రాజు, ప్రధాన కార్యదర్శి ఎర్రం శ్రీమన్నారాయణ, ఎల్లారెడ్డి ప్రచార కార్యదర్శులుగా సంపునూరి దశరథం, దేవయ్య, సలహాదారులుగా బండి గంగరాజు, ముత్యాల నరేష్, కోశాధికారిగా మెరుగు మల్లేశంలు ఎన్నికయ్యారు. ఈ కమిటీ సంవత్సర కాలం పని చేస్తుందని తెలిపారు.

# అధిక ఎస్ఎస్సి పరీక్ష ఫీజు వసూలు చేసిన మాంటిసోరి స్కూల్

## -పట్టించుకోని జిల్లా విద్యాధికారి
## -గత ఏడాది అధిక ఫీజు వసూలు చేసి జరిమానా కట్టిన యాజమాన్యం




కేవలం ధనార్జన కోసమే కొనసాగిస్తున్న రాజాపేట మాంటిస్సోరి స్కూల్ ఈ విద్యా సంవత్సరం కూడా ఎస్ఎస్సి పరీక్ష ఫీజు ఐదు రెట్లు వసూలు చేశారు. ఆదివారం పేరెంట్స్ విలేకరులకు వివరాలు తెలిపారు. జిల్లా విద్యాధికారికి ఈ విషయాన్ని విలేకరులు సోషల్ మీడియా ద్వారా సమాచారం అందజేశారు. ఈ విషయం తెలిసిన జిల్లా విద్యాధికారి కూడా పట్టించుకోవడం లేదని పేరెంట్స్ ఆరోపిస్తున్నారు. గత ఏడాది పది రెట్లు వసూలు చేయగా 50 జరిమానా విధించి తిరిగి రూ.10వేల జరిమానాకు కుదించారు. రెండోసారి అధిక ఫీజు వసూలు చేస్తే పాఠశాలపై కేసు నమోదు చేసి రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని చెప్పిన డీఈఓ స్పందించకపోవడం పట్ల పేరెంట్స్‌కు అనుమానం వస్తుందంటున్నారు. పాఠశాలను పూర్తిగా వ్యాపార సంస్థగా మార్చి కనీస చదువు లేకుండా విద్యాబోధన కరువై పేరెంట్స్ విద్యార్థులను నిత్యం వత్తుళ్లకు గురి చేస్తూ సంవత్సరానికి కోటి రూపాయల వ్యాపారాన్ని పాఠశాల యాజమాన్యం చేపడుతుందని తెలిపారు. డీఈఓ స్పందించకపోవడం సిగ్గు చేటని పేరెంట్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# దత్తాయపల్లిలో కన్నుల పండువగా అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన ఎర్రోజు బిక్షపతి చారి గురుస్వామి 18వ మహాపడిపూజ కార్యక్రమం ఆదివారం కన్నుల పండువుగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములు పాడిన పాటలు భక్తులను అలరించాయి. అనంతరం ప్రభుత్వ విప్‌ను అయ్యప్ప స్వాములు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట యాదగిరి గుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, యాదగిరి గుట్ట, ఆలేరు ఎంపీపీ చీర శ్రీశైలం, గంధమళ్ళ అశోక్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాల్ రా గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, లింగా రెడ్డి, అనిల్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, బాల్ రెడ్డి, ఐలయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# సొంత నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చేసిన సర్పంచ్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి సొంత నిధులతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఈదమ్మ తల్లి, నాంచారమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులకు ఎస్సీ కమ్యూనిటీ హాల్ మల్లికార్జున స్వామి గుడి మండపం బీసీ కమ్యూనిటీ హాల్ పనులకు తన సొంత ఖర్చులతో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పనులకు అనతి కాలంలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జూపల్లి గౌరీనాథ్, వార్డు సభ్యులు మాదాపురం కృష్ణ, జాగిల్లపురం రాజయ్య, మాజీ వార్డు సభ్యులు జాగిలాపురం భూమయ్య, దాసరి, గురు శ్రీశైలం, నాయకులు సుగ్రీవ చారి, జాగిలాపురం మల్లయ్య, రామయ్య, ఇంద్రసాల స్వామి, గురు మల్లేశం, సత్తయ్య, పురోహితులు కిషోర్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను చేనేత శాలువాతో సత్కరించిన రఘునాథపురం కాంగ్రెస్

**రాజాపేట ప్రభాతవార్త:**



ఆలేరు ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని ఆదివారం మర్యాదపూర్వకంగా రఘునాథపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కలిశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్ నేత, సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ నేత, ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, చల్లూరు చిన్న పోచయ్య, మారబోయిన సోమయ్య, బత్తెం బాలరాజు, బందేల యాదగిరి, కటకం గణేష్ నేత, బల్ల మహేష్ నేత, బల్ల హరీష్ నేత, కటకం శివ నేత, కటకం ప్రశాంత్ నేత, నారాయణ లాలి నేత, సామల పరామేష్ నేత, బిదేన నరేందర్, బిదెన వెంకటేష్, మిసా పోచయ్య, గడ్డమిది రాజు, ఏలిగెటి మధు నేత, చెన్న గణేష్ నేత, నరేష్ నేత, కలకుంట్ల సంపత్, కలకుంట్ల భాస్కర్, బాత్తెం అశోక్, తమ్మలీ అశోక్, ఉచేంతల స్వామి, నరేష్ ప్రేమ్ కుమార్, గైలపురం బాలరాజు, గోలి కిరణ్, సుర సిద్ధులు, బత్తేం కిరణ్, పోషయ్య, అదేపు గణేష్ పాల్గొన్నారు.

# నూతన పద్మశాలి సంఘంను ప్రారంభించిన కూరపాటి రాములు

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మోత్కూర్ మున్సిపాలిటీలో పద్మశాలి కాలనీలో నూతన పద్మశాలి సంఘం కార్యాలయంను అధ్యక్షుడు కూరపాటి రాములు ప్రారంభించడం జరిగింది. పద్మశాలీల ఐక్యత కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. చేనేత కార్మికులకు ఆసరా పింఛన్ కుటుంబంలో ఒకరికే పింఛన్ ఇస్తున్నందున భార్యభర్తలకు కూడా వర్తింపచేయాలని అన్నారు. పద్మశాలిలు వివిధ వృత్తుల్లో పనిచేసే వారందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులు ఎలగందుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పసుపుల హరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి వంగరి రాములు, సహాయ కార్యదర్శి రమేష్, కోశాధికారి నోముల రమేష్, సహాయ కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్, పసునూరి రమేష్, డైరెక్టర్లు ముషం సంతోష, ఏల వెంకటేష్, జోగు రామచంద్రయ్య, పోచం రాజు, చిందం శీను తదితరులు పాల్గొన్నారు.



యాద్రాద్రి భువనగిరి వార్త

# గిరిజన కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం

**రాజాపేట ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర గిరిజన చైర్మన్ బెల్లయ్య నాయక్‌ను ఆదివారం కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు సన్మానం చేసారు. ఈ సందర్భంగా డీసీసీ ఎస్టీ సెల్ రాంజీ నాయక్ చౌహాన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి బెల్లయ్య నాయక్ చాలా కృషి చేశారన్నారు. తండాలు గ్రామపంచాయతీలు కావడానికి తను 20 సంవత్సరాలుగా పోరాటం చేశారు. ఆ పోరాట ఫలితంగానే ఆదివారం తండాలు గ్రామపంచాయతీ అయినవి, వారి అభిమానంతోటి రాష్ట్రంలో ఉన్న తండావాసులు అందరూ ఏకతాటిపై వచ్చి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారు. ఇలాంటి బెల్లయ్య నాయక్ సేవలు కాంగ్రెస్ పార్టీకి చాలా అవసరం ఉందని అన్నారు. మహబూబ్‌బాబాద్ ఎంపీ టికెట్టు వారికి ఇచ్చి తనకు పార్లమెంట్‌కు పంపితే మన ఆదివాసీ గిరిజనుల పక్షాన ఎంతో పోరాటం చేస్తారు. రేపు జరగబోయే ఎంపీ ఎలక్షన్‌లో ఎంపీ టికెట్టు ఇవ్వాలని మా యాదాద్రి భువనగిరి గిరిజన కమిటీ పక్షాన కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజేందర్ నాయక్, రమేష్ నాయక్, మన్యా నాయక్, క్రాంతి నాయక్, ఎన్ఎస్‌యుఐ కార్యదర్శి రవీందర్ నాయక్, బిక్న నాయక్, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర పఠన వేదికకు దాతలుగా నిలిచిన అమిత్ర ఘూత యువజన సంఘ సభ్యులు

**మోత్కూర్ ప్రభాతవార్త:**



పాలడుగు గ్రామంలో గత రెండు మాసాల క్రితం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జిల్లా గ్రంధాలయ సంస్థ వారి సహకారంతో గ్రామ పౌర పఠనాలయం ఏర్పాటు చేసుకున్నాం. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రిపల్లీ యాదయ్య మాట్లాడుతూ.. తమ గ్రామ గ్రంధాలయానికి అవసరమైన సామాగ్రి, డిమాండ్ కలిగిన పుస్తకాలను ఆసక్తి కల్గిన గ్రామ పౌరులు, విద్యావేత్తలు ఎవరైనను దాతలుగా నిలవాలని క్రమ, క్రమేణా గ్రంధాలయం వృద్ధి చెందాలని అభ్యర్థన కోరారు. అందులో భాగంగానే ఆదివారం గ్రామానికి చెందిన అమిత్ర ఘూత యువజన సంఘం సభ్యులు ముందుకొచ్చి దాదాపు రూ.6వేలు విలువ గల పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. అందుకు సర్పంచ్ సంఘ సభ్యులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, సంఘ అధ్యక్షులు పబ్బు కంట్లం, కార్యదర్శి యమకాంత్, సురేష్, మహేష్, పవన్, కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

*మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని పెద్దబజార్‌లో గల శ్రీఅలివేలుమంగాపద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో 31వ వార్షిక శ్రీవారి కళ్యాణ మహోత్సవం అదివారం స్థానిక శ్రీ మార్కొండయ్యఫంక్షన్‌హాల్‌లో అలయ కమిటి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీశోభకృత్ నామ సంవత్సర మార్గశిర శుద్ద పంచమి, వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ శ్రీ పద్మావతి వెంకటేశ్వరస్వామిల కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. అలయ కమిటి శాశ్వత అధ్యక్షులు చీదెళ్ల బ్రహ్మం పర్యవేక్షణలో జరిగిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కర్నాటి రమేష్, పట్టణ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, డాక్టర్ బండారు కుశలయ్య, గోదాల జానకిరాంరెడ్డి పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవానికి అన్నప్రసాద వితరణ ఎస్విటి ఇండస్ట్రీస్ యాజమాని



ఎస్.వెంకటేశ్వర్లు సహకారంతో, ప్రసాద వినియోగాన్ని గుడిపాటి నవీన్‌కుమార్, పద్మాకర్‌ల సహకారంతో ఏర్పాటు చేశారు.

## అంగన్‌వాడీ టీచర్లకు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే బిఎల్‌అర్‌కు వినతి

*మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అధ్వర్యంలో అదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)ను పలు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ల, హెల్పర్ల సంఘం నాయకురాలు జూలకంటి మల్లేశ్వరి, విజయ, నాగమణి, తిరుమల్లేశ్వరి, సుజాత, చిట్టిపోలు స్వరాజ్యం, విజయ, అయా కాంత తదితరులు మాట్లాడుతూ పేస్కేల్ పోస్టు అంగన్‌వాడీలకు అవకాశం కల్పించాలని, వేతనాలు పెంచాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించడంతో పాటు సిహెచ్‌సి సెంటర్లలో గర్భిణీలకు, బాలింతలకు వంట వండే అదనపు భారం తీసివేయాలని, అంగన్‌వాడీ టీచర్లకు ఇంటిస్థలాలు, ఇల్లు కట్టించుకునే విధంగా చొరవ తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే బిఎల్‌అర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

## సిపిఐ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

*దేవరకొండ,17డిసెంబర్,ప్రభాతవార్త:*




నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన సిపిఐ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే నేనేవత్ బాలు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.ఆదివారం పట్టణంలోని పల్లా పర్వతరెడ్డి భవన్‌లో నిర్వహించిన సిపిఐ నియోజకవర్గ మండలాల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఐ కార్యకర్తలను కాంగ్రెస్ కార్యకర్తలకు సమానంగా ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మిత్రపక్షమైన సిపిఐని కలుపుకుని ముందుకు వెళతామని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తామని ,ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్‌ను సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో జాతీయ సమితి సభ్యులు,మాజి ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉజ్జిని యాదగిరిరావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహా, ఎంపిపి జానుయాదవ్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహా, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జాల నరసింహారెడ్డి, శిరందాస్ కృష్ణయ్య, వాడత్య దేవేందర్‌నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రామ్‌సింగ్, పట్టణ అధ్యక్షుడు యునుస్,పున్న వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ధనుర్మాస పూజలు ప్రారంభం

*మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణ శివారు రైల్వేకాలనీలో శ్రీసాయిదత్త అశ్రమం అవరణలోని శ్రీ అష్టలక్ష్మి మందిరంలో ధనుర్మాస పూజలు అదివారం ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున సుప్రభాతంతో ప్రారంభించి తిరుప్పావై ప్రవచనం, అర్చన, అరగింపు, తీర్థగోష్టి శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం జరిపించారు. అలయ పూజారిఅజయ్ త్రిపాఠి మాట్లాడుతూ నెల రోజుల పాటు జరిపే ధనుర్మాస పూజలకు ఎంతో విశిష్టత ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ వేడుకల్లో అలయ అధ్యక్ష కార్యదర్శులు గుండా శ్రీనివాస్, గుడుగుంట్ల నరేందర్, వీవీఎల్ ప్రతాప్, మట్టయ్య, సోమన్న, జగన్నాధరావు, జానకిరాముడు, వెంకన్న, విక్రమ్, విజయ్‌కుమార్, భవాని, పద్మ, భాగ్యలక్ష్మి, మంజుల, శారద, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## పరమత సహనం పాటిస్తూ అభివృద్దికి పాటుపడాలి

*మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటిస్తూ దేశ సమగ్ర, అర్థిక, సామాజిక అభివృద్ధికి పాటు పడాలని డాక్టర్ అదర్శకుమార్ అన్నారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎండి జునేద్ ప్రతి ఏడాది అయ్యప్ప భక్తులకు అన్నదానం చేసేవారని, ఈ క్రమంలో అతను ఇటీవల భౌతికంగా దూరమైనప్పటికీ అదివారం సేవలను గుర్తు చేసుకుంటూ పురం వెంకట్, గయాస్, చంటి,నాగేందర్ తదితరులతో కలిసి స్థానిక ఎంఎన్‌ఫంక్షన్‌హాల్‌లో సుమారు 300మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వ జీవన విధానాలకు నిలయమైన దేశంలో ఈ సంస్కృతిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమాన్, అమీర్, మునీర్, అక్బర్, గౌస్, ఇమ్రాన్, బంటు రాము తదితరులు పాల్గొన్నారు.

## అమ్ అద్మీపార్టీ బలోపేతమే లక్ష్యం: జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



పేద ఇతర వర్గాల ప్రజలందరికి విద్య,వైద్యం ఇతర సేవలను అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న అమ్‌అదీ పార్టీ నల్లగొండ జిల్లాలో బలోపేతమే లక్ష్యంగా కృషి చేస్తామని అ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ కుతుబుద్దీన్ అన్నారు. అదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్, రాముగౌడ్, అన్సారీల సమక్షంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా యారా శ్రీనివాస్, కోశాధికారిగా రవీందర్‌లు ఎన్నికయ్యారు. పార్టీ జిల్లా బాధ్యతలను అప్పగంచిన నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన కుతుబుద్దీను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)కు పలువురు అభినందనలు


*మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



మిర్యాలగూడ నూతన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)ను అదివారం పలువురు పట్టణ ప్రముఖులు కలిసి అభినందించారు. సామాజికవేత్త, జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్‌అహ్మద్‌షరీఫ్ తమ ఫౌండేషన్ సభ్యులతో కలిసి నోట్‌బుక్స్, పెన్నులు అందజేసి బిఎల్‌అర్‌ను అభినందించారు. అయన వెంట సుదర్శన్‌రెడ్డి, అహ్మద్, పొగుల సందీప్, సంజీవరెడ్డి, రషీద్, అలీమ్, మస్తాన్ తదితరులున్నారు. అదే విధంగా ఫేయిత్ బంజారా అనాధ అశ్రమ నిర్వాహకులు ధీరావత్ హన్యానాయక్ విద్యార్థులకు కలిసి ఎమ్మెల్యే బిఎల్‌అర్‌కు నోట్‌పుస్తకాలు అందజేసి అభినందించారు.

## రిటైర్డ్ ఉద్యోగులు సమాజసేవకు పాటుపడాలి: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సామాజిక సేవకు పాటుపడాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. జాతీయ పెన్షన్‌డే సందర్భంగా అదివారం పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో జరిగిన పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సన్మాన కార్యక్రమానికి అయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ మిర్యాలగూడ అభివృద్ధికి రిటైర్డ్ ఉద్యోగుల సలహాలు, సూచనలు ఎంతో అవసరమన్నారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు ములుగులో జన నీరాజనం

### మహ్మద్ గౌస్ పల్లె నుండి మేడారం వరకు జన సంద్రంగా మారిన ములుగు పట్టణం

ములుగు, డిసెంబర్ 17, ప్రభాతవార్త : మంత్రిగా బాధ్యతలు చేపట్టి అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసిన పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కకు ములుగు ప్రజలు గిరిజన నృత్యాలు, డప్పు చప్పుళ్లు, కోలాటంతో నీరాజనం పలికారు. మహ్మద్ గౌస్ పల్లె నుండి మేడారం వరకు అడుగడుగున ఆయా గ్రామాల్లో వేల సంఖ్యలో ప్రజలు హాజరై సీతక్కకు స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఆమె ఎమ్మెల్యేగా హైదరాబాద్ వెళ్లి మంత్రిగా తిరిగి ములుగు వచ్చారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ములుగు నియోజకవర్గం నుండి ప్రతిరోజు ఎంతో మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, సెలవు రోజున జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు



హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు వెళ్లి బొకే అందించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో మంత్రి హోదాలో సీతక్క ఆదివారం ములుగు కు వస్తున్న సందర్భంగా మహ్మద్ గౌస్ పల్లె నుండి మేడారం వరకు ములుగు, మల్లంపల్లి, గోవిందరావుపేట, పస్రా, తాడ్వాయి, మేడారం గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఫెక్సీలు ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటు కున్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రిగా తొలిసారి ములుగు నియోజక వర్గానికి వస్తున్నందున అభిమానులు పుష్ప గుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి, శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోతు రవి చందర్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ములుగు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు మల్లాడి రాంరెడ్డి, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, ప్రశాంత్, శ్యాం సుందర్ రెడ్డి, వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ములుగు మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, నాయకులు బానోతు భాస్కర్, సాద శంకర్, కొండ తిరుపతి, చంద్రాకర్ రెడ్డి



తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల భవన పూర్తికి సహకరిస్తాం: ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

విశ్రాంత ఉద్యోగుల భవన స్థల వివాదాన్ని పరిష్కరించి భవనం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ పెన్షనర్స్ డేను పురస్కరించుకొని పట్టణంలోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన విశ్రాంత ఉద్యోగుల సమావేశం సభాధ్యక్షులు కోడెం ఈశ్వరమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎమ్మెల్యే దొంతి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ పెన్షనర్స్‌కు ఇచ్చిన భవనం పూర్తి అయ్యేలా చూస్తానని, ఏవిధమైన స్థలవివాదం వున్నా పరిష్కరిస్తానని, సరిపోయేంత స్థాయిలో కార్యాలయ స్థలం ఉండేలా చూస్తానని, మీకు ఇవ్వలసిన డీఏలు, వేతన మంజూరు బాకాయిలను వెంటనే చెల్లింపులు జరిపేలా చూస్తానని తెలియజేశారు. అన్ని వర్గాల విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను ఫిబ్రవరి 24 వరకు పురస్కరించబడుతాయని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల లక్షామరెడ్డి, అసోసియేట్, అధ్యక్షులు



కుసుమ భద్రయ్య, కార్యదర్శి సౌద సత్యనాఆయణ, సంయుక్త కార్యదర్శి బొట్ల కేదారి, మండల కార్యవర్గము అసోసియేట్ అధ్యక్షులు పల్లె శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాక్షులు రామగోని సుధాకర్‌గౌడ్, మేరుగు లక్ష్మణబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.వీరస్వామి, వి.సక్కుబాయ్, ప్రచరణ కార్యదర్శి మాచర్ల మల్లుగౌడ్, జిల్లా కౌన్సిలర్లు గండి నర్సయ్యగౌడ్, వరంగంటి కుమారస్వామి, నేరెళ్ల సరోజన దార్ల సారయ్య పాల్గొన్నారు.

## మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్‌కు మంత్రిపదవి కేటాయించాలి

### -మంత్రివర్గంలో లంబాడి సామాజిక వర్గానికి చోటు కల్పించాలి

మహబూబాబాద్, డిసెంబర్17,ప్రభాతవార్త





ఇటీవల రాష్ట్రంలో నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్‌లో లంబాడ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పించాలని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎస్.కె ముస్తాఫా, పద్మం ప్రవీణ్, సూరనేని రాములు కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లంబాడిలు అధికంగా ఉన్నారని అందులో భాగంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో అధికసంఖ్యలో ఉండడంతో నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్‌కు మంత్రిపదవి కేటాయించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారన్నారు. గిరిజనులమీద కాంగ్రెస్ పార్టీకి అపార ప్రేమ ఉండడంతో ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి హాయంలో రవీంద్ర నాయక్ గిరిజన మంత్రిగా ఉన్నప్పుడు ఇందిరాగాంధీచోరవతో లంబాడిలకు రిజర్వేషన్ కల్పించారని ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుం దన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్ విద్యావంతుడు, గతంలో వారి తండ్రి జెడ్పిటిసిగా, సతీమణి ఉమమురళినాయక్ మున్సిపల్ చైర్మన్‌గా సేవలు చేశారని వారిపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవన్నారు. మురళినాయక్ వైద్యవృత్తిలో ఉంటూ అనేక మందికి వైద్యం అందించిన సేవాదృక్పథం కలిగిన నాయకుడని అతనికి మంత్రి పదవి ఇస్తే ఆ పదవికే వన్నె తెచ్చి కచ్చితంగా న్యాయం చేస్తారని అన్నారు. అదేవిధంగా రెండోదఫా మంత్రివర్గం కూర్పులో మహబూబాబాద్ ఎస్టి నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే మురళినాయక్‌కు మంత్రిపదవి కేటాయిస్తారని కాంగ్రెస్ పార్టీపై నియోజకవర్గ ప్రజలకు అపార నమ్మకం ఏర్పడిందన్నారు.

## రిటైర్డ్ రైల్వే ఉద్యోగుల సన్మానించిన నాయిని

ప్రభాతవార్త- సుబేదారి: కాజిపేట రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు సంక్షేమం సంఘం ఆహ్వానం మేరకు కాజిపేట రైల్వే కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయ కులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ మీ అందరు నాకు సహాయ సహకారాలు అందించి నా గెలుపుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు నుంచ అశోక్, గుంటి కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకుష్, రిటైర్డ్ ఉద్యోగు సంఘం అధనక్షులు సంగమయ్య, సెక్రటరి కేవి.రావు, కోశాధికారి కే. ఐలయ్య, ఎండి. జహంగీర్, కే.సమ్మయ్య పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కకు స్వాగతం పలికిన పద్మశాలి సంఘం

ములుగు, డిసెంబర్ 17, ప్రభాతవార్త : రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ మొదటి సారిగా మంత్రి హోదాలో ములుగుకు వచ్చిన సందర్భంగా గట్టమ్మ దేవాలయం వద్ద పద్మశాలి ములుగు జిల్లా సంఘం ఆమెకు పుష్ప గుచ్ఛం ఇచ్చి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దాసి పుష్ప జనార్ధన్, ఉపాధ్యక్షుడు తాళ్ల రాజీరు, కార్యదర్శి చిప్ప అశోక్, కోశాధికారి చంచు రమేష్, తాడ్వాయి మండల అధ్యక్షులు పల్నాటి సత్యం, కుల పెద్దలు ఏళ్ల మధుసూదన్, కొండి సదానందం, చిందం రాజమల్లు, వినయ్ కుమార్, ఇంజపురి శ్రీనివాస్, మోతె శ్రీనివాస్, కొండబత్తుల లక్ష్మణ్, గడదాసు సారయ్య, నామని శంకర్, బెజ్జరి వెంకన్న, కూచన రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

దుగ్గొండి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన తాటికొండ రాజు హరిత దంపతుల కుమార్తె ప్రణవిసాయి శివచారి గిర్నిబావి వందన గార్డెన్‌లో వివాహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం హాజరై దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, నాయకులు నర్సింగరావు, రామారావు, పొగాకు వెంకటేశ్వర్లు, వేముల ఇంద్రదేవ్, రమణారెడ్డి, మాటేటి రవి, పొగాకు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రాస్ కంట్రీ పోటీలకు 40మంది హాజరు

మహబూబాబాద్ (నెహ్రూసెంటర్ ) డిసెంబరు 17 ప్రబాతవార్త: అదివారం జిల్లాకేంద్రంలో జరిగిన క్రాస్ కంట్రీ పోటీలకు 40మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఇందులో ఉమెన్, మెనూ పాల్గొనగా 20 సంవత్సరాలు,18సంవత్సరాలు 16సంవత్సరాల బాలబాలికలు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన వారిని ఈనెల 23న జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు తీసుకెళ్ల తామని జనరల్ సెక్రెటరీ బి నాగమణి తెలిపారు.ఈ జిల్లా మీట్‌లో పిఇటీలు అసోషియేషన్ సభ్యులు ఉన్నారు.

## యోగా శిబిరాన్ని వినియోగించుకోవాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఉచిత యోగా శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని చెన్నారావుపేట గ్రామానికి చెందిన యోగా గురువు ములుక ఐలయ్య తెలిపారు. శ్రీపరివార్ ఆధ్యాత్మిక సేవా సంస్థ స్థాపించి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా ఉచిత యోగా సాధన శిభిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నర్సంపేట పట్టణంలో నేడు సాయంత్రం యోగా శిబిరం ప్రారంభ కార్య క్రమం ఉంటుంద న్నారు. పాల్గొనాల్సిన ఆసక్తి కలిగిన వ్యక్తులు పూర్తి సమాచారం కొరకు 9603233670 నెంబర్‌ను సంప్రదించా లన్నారు.

## మిత్రుడి కుటుంబానికి చేయూత

చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో మిత్రుడి కుటుం బానికి పలువురు చేయూత నందించారు. గ్రామానికి చెందిన గొట్టె సూరమ్మ ఇటీవలే పాము కాటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా మృతురాలి కుమారుడు రాజు చిన్ననాటి మిత్రులు మృతిపట్ల విచారం వ్యక్తం చేసి స్నేహితున్ని పరామర్శించారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి రూ.8700 అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కెంచ ప్రవీణ్, పులుచేరు రాజేందర్, అన్న భీరయ్య, వల్ల వేణు, రాసమల్ల సతీష్, వైనాల రాజు, ఎడ్ల రాజిరెడ్డి, నల్లతీగల శ్రీనివాస్, పులి రమేష్, అల్లాడి స్వామి తదితరులు ఉన్నారు.

# ఘనంగా కామ్రేడ్ గునుగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రం ప్రారంభం

## సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

<u>*నూతనకల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:*</u>

మండల కేంద్రంలో కామ్రేడ్ గునుగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్ర భవనాన్ని వారి కుమారుడు గునుగంటి అన్వేష్, కుమార్తె బత్తిని సమతలు నిర్మాణం చేయగా ఆ భవనాన్ని పెద్దింటి రంగారెడ్డి అధ్యక్షతన ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బారీ ర్యాలీ నిర్వహించి అనంతరం గునుగంటి సత్యనారాయణ సతీమణి గుణగంటి జగదాంబ చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సభ అధ్యక్షులు రంగారెడ్డి, సీపీఐ ఎంల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు ఆవునూరి మదన్నలు మాట్లాడుతూ సత్యనారాయణ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వారు జీవించిన కాలం ప్రజాసేవక తన జీవితాన్ని అంకితం చేశారని, విద్యార్థులను తీర్చిద్దిడంలో తనకు సాటి ఎవరూ లేరని, వారి స్మారకార్థం ఈ విజ్ఞాన కేంద్ర భవనాన్ని ఏర్పాటు చేయడం కోసం ప్రతి ఒక్కరు అహర్నిశలు శ్రమించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షులు కోటేశ్వరరావు, అరుణోదయ రాష్ట్ర అద్యక్షులు



పరకాల నాగన్న, సీపీఐ ఎంల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, డివిజన్ కార్యదర్శి గంట నాగయ్య, బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, పాలెబోయిన కిరణ్‌కుమార్, దేశోజు మదు, సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్న అశోక్, జటంగి వీరమల్లు పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు సన్మానం

<u>*రాజాపేట ప్రభాతవార్త:*</u>



ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆదివారం రాజాపేట మండల కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సత్కరించారు. ప్రభుత్వ విఫ్‌గా నియమితులైన సందర్భంగా అభినందిస్తూ మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సత్కరించారు. రాజాపేటలోని శివాలయం అర్చక స్వాములు వైరాగ్యం చంద్రశేఖర్ పంతులు తీర్థ ప్రసాదాలు అందజేసి మొక్కను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి సహాయం

<u>*మోత్కూర్ ప్రభాతవార్త:*</u>



మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామానికి చెందిన దెండే శివ కుమార్(36) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా నిరుపేద కుటుంబం కావడంతో మృతుని దశ దిన కార్యక్రమం సందర్భంగా వారి కుటుంబానికి ఆరాధ్య ఫౌండేషన్ పొడిచేడు గ్రామ శాఖ అధ్యక్షుడు నర్రె సురేష్ కుమార్ 50 కిలోల బియ్యం, 5 లీటర్ల నూనె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గ్రామ గౌరవ అధ్యక్షుడు లెంకలపల్లి బిక్షం, ఉప సర్పంచ్ కప్పే వెంకటేష్, నాయకులు పర్వతం షణ్ముఖ చారి, కాసార్ల సైదులు, దేండే యాదగిరి, జిట్ట సైదులు, కప్పే శ్రీరాములు, నర్రె బిరుమల్లు, బండ శ్రీశైలం, సిరిగిరి ప్రవీణ్, జిట్ట అంజయ్య, రచ్చ చందు, ధెండే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిపర్తి గ్రామానికి బస్సు సౌకర్యం

<u>*తుంగతుర్తి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*</u>



తెలంగాణ వచ్చిన తరువాత నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎన ుముల రేవంత్‌రెడ్డి ఆశీ స్సులతో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అనుమతితో గత రెండు మూడు సంవత్సరాలుగా గొట్టిపర్తి గ్రామానికి బస్సు సౌకర్యం నిలిచిపోయింది. అట్టి సమస్యను అధిక మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజా శ్రేయస్సు కొరకు మొదటి వినతిపత్రం గొట్టిపర్తి గ్రామం నుంచి ప్రజల తరుపున గొట్టిపర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యాక్షులు చింతకుంట్ల వెంకన్న అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే ఈ వినతి పవిత్రమైనదిగా భావించి వెంటనే డిఎం పిలిపించి బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని చెప్పారు. దీనికి డిఎం వెంటనే స్పందించి హామీ ఇచ్చి ఆదివారం బస్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు చీకటి వెంకన్న, చింతకుంట్ల రాజు, చిలకల మహేష్, అన్నబోయి సంతోష్, కొండ ఉపేందర్, కోతి జనార్ధన్, బొమ్మరబోయిన కొమురయ్య, చంద్రమౌళి, నాలి రమేష్, వంగాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

<u>*తుంగతుర్తి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*</u>

ఇటీవల మరణించిన వెంపటి గ్రామం వాసి తప్పెట్ల అంజమ్మకు తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర నాయకులు బొజ్జ శ్రీధర్ వారి యొక ్క ఆర్థిక పరిస్థితుల నిమిత్తం క్వింటా బియ్యం, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి నర్స య్య, జిల్లా నాయకులు శోబన, పాల్వాయి పరుశరాములు, గద్దల సైదులు, తప్పెట్ల శంకర్, చిటిపాక అశోక్, కొండగడుపుల ఎల్లయ్య, పంతం పరుశరాములు, జాలిగల రాజు, పరుశరాములు, జాజిగుల్ల రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఎన్‌ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అన్నదాన కార్యక్రమం

<u>*పెద్దవూర, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*</u>



మండలంలోని పాల్తితండా గ్రామ పంచాయతీలో గల పాల్తి కవిత అంత్యక్రియలో కడసారి చూపు చూ సే ందుకు వచ్చిన బంధుమిత్రులకు పులిచర్ల ఆడబిడ్డ భారతీయ జనతా పార్టీ నాగార్జునసాగర్ నియో జకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ ఎన్‌ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కంకణాల నివేదిత దాదాపు 200మందికి తన ఎన్‌ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎస్టిసెల్ అసెంబ్లీ కన్వీనర్ పాల్తి శంకర్‌నాయక్, అంగోతు సేవానాయక్, దేగావత్ జగన్‌నాయక్, పాల్తి రాజారావు, పాల్తి వస్త్రం, పాల్తి సక్రునాయక్, దత్తు నాయక్, మంగ్త నాయక్, గంగ, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# క్రైస్తవ మహిళలకు చీరల పంపిణీ

<u>*పెన్‌పహాడ్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:*</u>



మండల కేంద్రంలోని తెలుగు బాపిస్టు చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్బంగా మహిళలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో విదులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ద్వారా వెంకటరత్నం చంద్రకళ దంపతులు ఆదివారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక రక్షకుడైన క్రీస్తు పుట్టన రోజు పండుగను ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్తానిక పాస్టర్ యేసురత్నం, సంఘ అద్యక్షులు ఒగ్గు సామేల్ సుధ, క్రైస్తవులు యశోద, కమలమ్మ, ప్రమీల, వెంకటమ్మ, పద్మ, కావేరి, కీర్తన, చంద్రకళ, కాషాయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు విగ్రహం అందజేత

<u>*మోతె, డిసెంబర్ 17, ప్రభాతవార్త:*</u>



మండల పరిధిలోని విభలాపురం గ్రామంలోని అయ్యప్ప స్వాములకు కూసుమంచి మండలం బాగత్ వీడు గ్రామానికి చెందిన పడిశాల శ్రీను 12 కేజీల అయ్యప్ప స్వామి విగ్రహం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు శ్రీనుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోతె మండల గురుస్వామి నారాయణరెడ్డి, విభలాపురం గురుస్వామి కంకణాల శ్రీను, వేముల కృష్ణస్వామి, ఏపూరి మహేస్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికి అండగా ఉంటానన్న జిఎన్ ఫౌండేషన్

<u>*తుంగతుర్తి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*</u>



సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం తుంగతుర్తి మండల పరిధి అన్నారం గ్రామానికి చెందిన మరికంటి జనార్ధన్ కొంతకాలం నుండి హైద్రాబాద్ ప్రైవేట్ స్కూల్‌లో పిఈటి ఉద్యోగం చేస్తున్నా జీవనం సాగిస్తున్న జనార్ధన్ తన అద్దె ఇంట్లో బాత్రూంలో జారి పడటంతో తలకు బలమైన గాయమై మృతి చెందాడని తెలుసుకున్న జిఎన్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర నాయకులు రాష్ట్ర దళిత రత్న అవార్డు గ్రహీత బాషపంగు భాస్కర్ తక్షణ సాయం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం మృతుడు జనార్ధన్ కుటుంబానికి అండగా ఉంటానని అతని ఇద్దరు కుమారులకు కార్పోరేషన్ చదువుకు అయ్యే ఖర్చు జీఎన్ ఫౌండేషన్ భరిస్తుందని అదేవిధంగా కరివిరాల, కొత్తగూడెం గ్రామంలో ప్రమాదంలో రెండు చేతులు విరగిన స్థితిలో ఉన్నాడని తెలిపి వారికి రూ.5వేల ఆర్థిక సహాయం పంగు భాస్కర్ అందజేశామన్నారు. కార్యక్రమంలో జీఎన్ ఫౌండేషన్ సభ్యులు పేత్తపురం విజయ్‌కుమార్, కార్తీక్, శ్రీకాంత్, నాగరాజు, అన్నారం గ్రామ సర్పంచ్ అనూక్, విజయ్‌కుమార్, అయోధ్య, మల్లేష్‌నేత తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్తు సమావేశానికి ముస్తాబైన ఎంపిపి కార్యాలయం

### మంత్రి శ్రీధర్‌బాబుకు ఘనస్వాగతానికి ఏర్పాట్లు

### ఎంపిపి కొండ శంకర్

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి ప్రమాణాస్వీకారం చేసి తొలిసారిగా మంథని మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి విచ్చేస్తున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రికి ఘన స్వాగతం పలకటానికి ఎంపిపి కొండ శంకర్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. నేడు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరు కానున్న మంత్రి శ్రీధర్‌బాబు కోసం మండల పరిషత్తు కార్యాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు , గతంలో ఉన్న మాదిరిగా కాకుండా కొత్తగా రంగులు వేయటంతో పాటు సమావేశ మందిరాన్ని అందంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు మండల పరిషత్తు సమావేశానికి హాజరు కావటానికి మండల పరిషత్తు కార్యాలయం ఆవరణంలోనికి వచ్చిన వెంటనే వేద పండితులతో పూర్ణ కుంభంతో స్వాగతం పలకటంతో పాటు మంగళ వాయిద్యాలతో సమావేశ మందిరంలోకి తీసుకెళ్లటానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కొండ శంకర్ మాట్లాడుతూ మంథని మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి తొలిసారిగా హాజరు అవుతున్న స్తానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబును మండల పరిషత్తులోకి ఆత్మీయంగా



ఆహ్వానించటానికి మండల పరిషత్తు సభ్యులు, సర్పంచ్‌లు సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు. నేడు జరిగే మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు, మండల పరిషత్తు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

# మంథనిలో తీవ్ర విషాదం

### రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల మృతి

మంథని రూరల్ - ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములు మృతిచెందిన సంఘటన మంథని మండలంలో శనివారం రాత్రి జరిగింది. మంథని మండలం లక్కేపూర్ గ్రామశివారులో శనివారం రాత్రి మంథని పట్టణానికి చెందిన తాటి నాగరాజు (43) అతని తమ్ముడు తాటి నవీన్ (35) మంథని నుండి బేగంపేటకు



ద్విచక్ర వాహనం పైన వెలుతుండగా లక్కేపూర్ గ్రామ శివారులో మట్టి లోడ్‌తో వెలుతున్న ట్రాక్టర్ ఢీకోనగా అక్కడికక్కడే మృతి చెందారు. కాగా ట్రాక్టర్ డైవర్ ట్రాక్టర్‌ను రోడ్డు పక్కనే వదిలేసి పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నారు. మృతుడు నాగరాజుకు బార్య కూతురు ఉండగా నవీన్‌కు బార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సంఘటన మంథనిలో విషాదం నింపింది

# భరోసా ఇచ్చి మెరుగైన వైద్యం అందించిన మంత్రి శ్రీధర్‌బాబు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన గుర్రం సతీష్ అనే యువకుడు ప్రమాద వశాత్తు ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడగా ఆయన హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించి అతని కుటుంబాని భరోసాగా మంత్రి శ్రీధర్‌బాబు నిలిచారు. ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన సతీష్‌ను నీమ్స్‌లో చేర్పించగా అతనికి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించటంతో పాటు ఆసుపత్రిలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్నివిధాలుగా జాగ్రత్తలు మంత్రి శ్రీదర్‌బాబు తీసుకున్నాడు.. అదేవిధంగా ఆదివారం ఆసుపత్రి డిశ్చార్జీ కాగా అతనికి అంబులెన్సు ఏర్పాటుచేసి ఇంటివద్దకు తీసుకెళ్లేవిధంగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సతీష్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు శ్రీధర్‌బాబు తమ




కుటుంబంపైన చూపిన అభిమానాన్ని మరువలేమన్నారు. జీవితాంతం తాము శ్రీధర్‌బాబుకు రుణపడి ఉంటామని తెలిపారు.

# ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం

### - జిల్లెల్ల నుంచి వేములవాడ రాజన్న దేవాలయం వరకు భారీ బైక్ ర్యాలీ, గజమాలతో ఘన సత్కారాలతో స్వాగతం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్‌గా నియమితులైన తర్వాత తొలిసారి సొంత నియోజక వర్గంకు ఆదివారం వచ్చిన సందర్భంగా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల క్రాసింగ్ వద్ద నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు పుష్ప గుచ్చం అందించి ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ఉన్నటువంటి ప్రాంత ఎమ్మెల్యేకు ప్రభుత్వ విప్ రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, దీనికి ప్రత్యేక కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు



ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచాలని వారు ఆకాంక్షించారు. నియోజక వర్గంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ విప్‌గా తోడ్పాటు అలందించాలని కోరారు. జిల్లెల్ల నుంచి వేములవాడ రాజన్న దేవాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు గజమాలతో సత్కరించారు. అనంతరం నేరుగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన డీఎస్పీ నాగేంద్ర చారి

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విప్‌గా నియమించిన తరువాత మొదటి సారిగా ఆదివారం వేములవాడకు చేరుకున్నారు. వేములవాడలోని ఆయన నివాసంలో స్థానిక డీఎస్పీ నాగేంద్ర చారి మర్యాద పూర్వక ంగా కలిసి పూలమొక్కను అం దించ ారు. నియోజక వర్గ ంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని డీఎస్పీకి ఆది సూచించారు.



# మంథనిలో ఘనంగా పెన్షనర్ల దినోత్సవ వేడుకలు



మంథని - ప్రభాతవార్త

అఖిల భారత 41వ పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మంథనిలో పెన్షనర్ల సంఘం ఆధ్వర య్ంలో ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక సీతారామా సేవాసదన్ ఆధ్వర్యంలో పలువురు పెన్షనర్లను సన్మానించారు. మంథని పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ ఆధ్వర య్ంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అద య్క్షుడు బానుపట్ల సుధాకర్‌రెడ్డి, తనుగుల విజయకుమార్‌తో పాటు పలువురు పెన్షనర్లు పాల్గొనగా 15మంది పెన్షనర్లకు సన్మానించారు.

# అభిమాన నాయకునికి సైకత శిల్పం ఏర్పాటు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



మంథని నుండి 5వ సారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్ర మంత్రిగా భాద్యతలు స్వీకరించి తొలిసారి మంథనికి విచ్చేసు ్తన్న సందర్భంగా కమాన్‌పూర్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో మంత్రి శ్రీదర్‌బాబు బారీ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేశారు. కమాన్‌పూర్ ఎక్స్‌రోడ్డులో ప్రత్యేకంగా తీసుకవచ్చిన ఇసుకతో సైకత శిల్పి ద్వార శ్రీధర్‌బాబు చిత్రపటాన్ని నిర్మాణం చేశారు. తొలిసారిగా మంత్రి హోదాలో మంథనికి వస్తున్న శ్రీధర్‌బాబు ఈ సైకత శిల్పాని ్న వీక్షించనున్నారు. దీని కోసం తగిన ఏర్పాట్లు మండల కాంగ్రెస్ పార్టీ చేసింది.

# మహాపాదయాత్ర పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములకుక సన్మానం

మంథని - ప్రభాతవార్త



మంథని నుండి శబరిమలైకు మహాపాదయాత్ర చేపట్టి శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకుని తిరిగి మంథనికి చేరుకున్న పట్టణానికి చెందిన కాయితోజు సమ్మయ్య, అనిల్ స్వాములకు మంథనిలోని అయ్యప్ప దీక్షా పరులు, భక్తులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. స్థానిక అయ్యప్ప ఆలయం నుండి స్వామివారి శరణుగోషతో ర్యాలీఆ ఊరేగింపుగా వెళ్లి స్వాగతం పలికి వారిని ఆలయానికి తీసుకవచ్చారు. స్వామివారి దర్శన అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా పాదయాత్ర పూర్తి చేసుకున్న స్వాములు మాట్లాడుతూ అయ్యప్పస్వామి కృపతో తాము మహాపాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఓడ్నాల శ్రీనివాస్, భద్రయ్యస్వామి, ఐలయ్యస్వామి తదితరులు ఉన్నారు

# వరల్డ్ రికార్డ్ కొరకు ప్రతిభ చూపిన తెలంగాణ కళాకారులు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 17 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన కళాకారులు ఆంధ్రప్రదేశ్ తాడేపల్లిగూడెంలో యువభారతి సాంస్కృతిక కళాసమితి, నవస్వర నాట్యకళామండలిసం యుక్తంగా నిర్వహించిన ప్రపంచ తెలుగుసాహిత్య కళా ఉత్సవాలలో అద్భుత ప్రదర్శన కనబరిచి సత్తాచాటినట్లు హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన కళాకారులు గుంటి పిచ్చయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో మహామంత్రి తిమ్మరుసు నాటకంలో పి.రోశయ్య, పట్టాభిదాసు, కంబాల శ్రీనివాస్, గుమ్మడెల్లి సైదులు అద్భుతంగా ప్రదర్శించారన్నారు. జస్టిస్‌చౌదరి పాత్రలో గుంటి పిచ్చయ్య, శ్రీకృష్ణసందర్భంలో బాలు, వెంకటేశ్వర్లు, జయరాజ్ అద్భుత నటనతో అందరినీ అలరించారన్నారు. వీరి ప్రదర్శనలను కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, డాక్టర్ కత్తిమండ ప్రతాప్, సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ల లక్ష్మిలు అభినందనలు తెలిపారు.



# వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 17 ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయం, శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయం, జ్ఞానసరస్వతి దేవాలయాల్లో ఆదివారం వైభవంగాధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయాల్లో ప్రధాన ఉత్సవమూర్తులకు, గోదాదేవి సుప్రభాత ప్రాతఃకాల ప్రత్యేక పూజలు, భక్తుల గోత్రనామాలు, విష్ణుసహస్రనామాలు, మంత్రపుష్పనీరాజనాలు, పంచామృత అభిషేకాలు, తీర్థ ప్రసాదవినియోగం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొండారెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీసభ్యులు పొట్టుముత్తు సోమలక్ష్మి, దయానంద్, కోట సూర్యప్రకాశరావు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మీచెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం శ్రీలక్ష్మీనరసింహస్వామివారి గరుడవాహన సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తగ్గుతున్న ఉష్ణోగ్రతలు వణికిస్తున్న చలి

నాగార్జునసాగర్, డిసెంబర్ 17,ప్రభాతవార్త:



రోజు రోజుకి ఉష్ణోగ్రతలు తగ్గుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో పర్యాటకుల రద్దీ కూడా తగ్గు ముఖం పట్టింది. ఉదయం 8 గంటల వరకు దట్టమైన మంచు దుప్పటి కప్పి ఉండడం వలన బయటకు రావాల్సిన ప్రజలు బయటకు రాలేకపోతున్నారు. నిత్యము జరగాల్సిన దినచర్య ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్ళలేకపోతున్నారు. దీంతో ఉబ్బసం, జలుబు, జ్వరాలతో అనారోగ్యం పాలవుతున్నారు. సాయంకాలం 7 తర్వాత మార్కెట్‌లో జనసంచారం పూర్తిగా తగ్గిపోతుంది. ఉదయం పూల చిరు వ్యాపార దుకాణాలను ఆలస్యంగా తీస్తున్నారు. డిసెంబర్ మాసం నుండి సాగర్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టడంతో ఇక్కడ ఉన్న అతిథి గృహాలు, హోటల్‌లకు గిరాకులు తగ్గాయని వ్యాపారస్తులు వాపోతున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం చలి ఎక్కువగా ఉన్నదని ప్రజలు వాపోతున్నారు.

# వైభవంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు

మేళ్ళచెరువు డిసెంబర్ 17 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదాభూనీళా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవకార్యక్రమాల్లో భాగంగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, విశ్వక్సేన ఆరాధన, కలశస్థాపన, పుణ్యాహవచనం, కంకణధారణ, దీపారాధనలు, గోపూజ, శ్రీగోదా లక్ష్మీరంగనాథ అష్టోత్తర శతనామాలతో కుంకుమార్చనలు, శ్రీ వెంకటేశ్వరునికి అమ్మవార్లకు పంచామృత అభిషేకములు, గోదాదేవి అమ్మవారు రచించిన తిరుప్పావైపాశురముల పఠనం, ప్రవచనం, నవహారతులు, మంగళనీరాజనమంత్రపుష్పములు, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల నిర్వహణ ప్రధాన పాచార్యులు, భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అయోధ్య శ్రీరాముడి తలంబ్రాల శోభాయాత్ర


మఠంపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త



అయోధ్య రామమందిరం నుండి మఠంపల్లి మండలకేంద్రానికి వచ్చిన అయోధ్య శ్రీరామ్‌లాలా ప్రాణ ప్రతిష్టపూజిత అక్షతలు మండలకేంద్రానికి చేరుకోవడంతో ఆదివారం మండలవ్యాప్తంగా ఉన్న హిందువులు, భక్తులు పెద్దసంఖ్యలో ప్రధానరహదారి వద్దకు చేరుకొని వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరంప్రధాన రహదారి వద్దనుండి ఊరేగింపుతో శోభాయాత్రగా గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్దకు భజన కార్యక్రమాలతో కన్నులపండువగా చేరుకున్నారు. అనంతరం ఆలయంలో అక్షతలకు అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వామివారి అక్షతలు గ్రామంలో ప్రతి ఒక్కరికీ అందేవిధంగా ఏర్పాట్లు చేయుస్తున్నామని, ఈ అక్షతలు తీసుకోవడం ద్వారా అయోధ్యకు వెళ్లినంత పుణ్యం లభిస్తుందని వారన్నారు. ఈ శోభాయాత్రలో వందలాదిగా భక్తులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు అండగా ఉంటా

త్రిపురారం,17డిసెంబర్,ప్రభాతవార్త:



నిస్సహాయ, ఆపదలో అభాగ్యులకు అన్ని వేళలా అండగా ఉంటూ తన వంతు సహాయం అందిస్తానని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అనుముల శ్రీనివాస్-శివపార్వతిల కూతురు నవ్య వివాహ ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, నాయకులు భరత్‌రెడ్డి, అనంతరెడ్డి, నయన్‌పాషా, కృష్ణారెడ్డి, ముస్తఫా, తదితరులు ఉన్నారు.

# ప్రమాదకరంగా మూల మలుపులు

## - హెచ్చరిక బోర్డులు పెట్టరా..?


హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 17 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నుండి మేళ్లచెరువు వెళ్లే ప్రధాన రహదారిలో వేపలసింగారం గ్రామపంచాయితీ పరిధిలోని మిట్టగూడెం వద్ద ఉన్న మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో రహదారిపై ఎదురుగావచ్చే వాహనాలు కనపడక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రహదారిని పునర్ నిర్మించిన హెచ్చరిక బోర్డులు పెట్టలేదని వారంటున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా సమస్యను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# బూరుగడ్డ దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 17 ప్రభాతవార్త



మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీశాల్మలీకంద ఆదివరాహలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, గోదాఅమ్మవారికిఅభిషేకం, అష్టోత్తరశతనామావళి, గోత్రనామాలు, సేవాకాలం, మంగళశాసనం, మొదటి పాశురతాత్పర్యం, దేవాలయ ప్రాంగణంలో పల్లకీసేవ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎంపిలక్ష్మణరావు, చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తలు సురభి కుషేల్, ఆలయఅర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, మంత్రిప్రగడవెంకటేశ్వరరావు, ఎరగానిభిక్షం, గురవయ్య, నర్సింహారావు, స్వామి, పూర్ణ, మల్లయ్య, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ఎద్దుల బండ్లకు రేడియం స్టిక్కర్ల పంపిణీ

*నాగారం 17 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని సూర్యాపేట-జనగాం జాతీయ రహదారిపై ఫణిగిరి గ్రామ శివారులో నిత్యం ఎడ్ల బండ్లకు వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతుండడంతో ఆ ప్రమాదాలను నివారించేందుకు ఫణిగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం రైతులకు రేడియం స్టిక్కర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాత్రి వేళలో ఎద్దుల బండ్లు కనిపించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనే ఉద్దేశంతో రైతులకు రేడియం స్టిక్కర్లను అందించామని అన్నారు. అనంతరం ఫణిగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నాగు వెంకన్న, ఆలకుంట్ల బాలకృష్ణలు రేడియం స్టిక్కర్లు బహుకరించగా కాంగ్రెస్ నాయకులు ఎడ్లబండ్లకు ముందు భాగం, వెనక భాగాన వాహనదారులకు రేడియం స్టిక్కర్లు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతి వీరమల్లు, రాంరెడ్డి, మందుల వెంకన్న, బత్తుల కర్ణాకర్,



యాట భాస్కర్, రావుల సత్తయ్య, అవిలయ్య, కల్లెట్లపల్లి రమేష్, వల్లాల రామయ్య, జాన్‌వెస్లి, శేఖర్‌రెడ్డి, నాతి వెంకన్న, జంపాల రవి, లక్ష్మికాంత్, మహేష్, మల్లయ్య, నరేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి విరాళం అందజేసిన బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్

*తిరుమలగిరి సాగర్, డిసెంబరు 17, ప్రభాతవార్త*



మండలంలోని నేతాపురం గంగమ్మ తల్లి దేవాలయానికి బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి రంగారెడ్డి రూ. 50 వేల విరాళం అందజేశారు. అదివారం తిరుమలగిరి మండలం నేతాపురం గ్రామంలో అ గ్రామ పెద్దల అహ్వానం మేరకు విచ్చేసి నూతన దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం దేవాలయానికి రూ. 50 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలన్నారు. గంగమ్మ తల్లి అశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అయన కోరారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి నేతాపురం సర్పంచ్‌లు కుమారి, జనార్ధన్‌రెడ్డి, బాసిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్‌లు దుర్గారెడ్డి, గురునాధం, పెద్దబోయిన వెంకటేశ్వర్లు, అంజయ్య, జానపాటి శ్రీను, సైదయ్య, నాగేశ్వర్‌రావు, రవి, నయింపాషా, నాగెండ్ల కృష్ణారెడ్డి, ముస్తాఫా, కరీం, నరేందర్‌రెడ్డి, యాదయ్య, బ్రహ్మచారి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 10 వేల అర్ధిక సహాయం

*తిరుమలగిరి సాగర్, డిసెంబరు 17, ప్రభాతవార్త:*



తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన సామాజిక కార్యకర్త, విలేకరి చింతమళ్ల శ్రీనివాస్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా అయన కుటుంబానికి మునగాల శ్రీనివాస్, సింగం నాగేశ్వర్‌రావులచే అంతిమ దహన సంస్కారాల నిమిత్తం పగడాల సైదులుయాదవ్ రూ. 10 వేల అర్ధిక సహాయం అందజేశారు. మృతుడి భార్య చింతమళ్ల మల్లమ్మ, కుమారుడు వెంకటయ్య, సుధాకర్‌లకు అర్ధిక సహాయం అందేవిధంగా చేశారు. తిరుమలగిరి గ్రామస్థులకు భరోసా కల్పిస్తున్నందుకు గ్రామ ప్రజలు అనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెంకటయ్య, యల్లయ్య, చిన్న యల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## కార్యాలయం ప్రారంభం

*కొండమల్లేపల్లి 17 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో గల హైదరాబాద్ రోడ్డులోని ఎస్వీ కాంప్లెక్స్‌లో ఆదివారం అస్తిత్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతుల శ్రేయస్సు కోసం నూతన వ్యవసాయ పద్ధతులను నూతన వ్యవసాయ యంత్రాలను పంటల దిగుబడిని ప్రోత్సహించే విధంగా దేశ ప్రధానమంత్రి పిలుపు మేరకు 10,000 ఫార్మా ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా చేయూతనందించుటకు అస్తిత్వ ఫౌండేషన్ చైర్మెన్ పంకజ్మల్ ఆధ్వర్యంలో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఈ సంస్థ ద్వారా ఆధునిక వ్యవసాయ పరికరాలను ఉపయోగించి మెరుగైన దిగుబడులు సాధించి పంటల నుండి ప్రాసెసింగ్ విధానం ద్వారా ఉపాధి అవకాశాలు మరియు స్త్రీ స్వావలంబనకు కృషి చేస్తూ గ్రామీణ ఆర్థిక ప్రగతికి తోడ్పాటును అందించే ఉద్దేశంతో ఈ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సంస్థ ద్వారా నాఫెడ్ నాబార్డ్, పిఎంఎఫ్ఎం, ఈపిఎం, ఈజిపి మరియు అగ్రి ఇన్ఫ్రా ఫండ్ ముద్ర స్కీం ద్వారా లోన్ సౌకర్యం సొంతంగా ఉపాధి పొందాలని రైతులకు సమృద్ధిగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్న అడిశర్లపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, ఉప సర్పంచ్ మంగ్యానాయక్, ఎఫ్‌పిఓ బెంబర్ పిల్లి మల్లేష్, వస్త్రం రవి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

*కొండమల్లేపల్లి 17 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్ష తీసుకున్న స్వాములకు ఆదివారం నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాత వాస స్పందన శ్రావణ్‌కుమార్ ఎస్పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ దేవరకొండ దంపతులు స్వాములకు అన్నదానం చేశారు. అన్నదానంకు సహకరించిన పుణ్య దంపతులను అయ్యప్ప స్వాములు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి గురుస్వామి, గణేష్ స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డిమల్ల స్వామి, జనార్ధన్ స్వామి, తోటపల్లి కృష్ణ స్వామి, బోడ అశోక్ స్వామి, బోడ నగేష్ స్వామి, జయశంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.




## తేజ్యా మృతి పట్ల సంతాపం

*తిరుమలగిరి 17 ప్రభాతవార్త*



మండలంలోని చింతలకుంట తండా గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాటోత్ తేజ్యా అకాల మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సంతాపం వ్యక్తం చేశారు. తేజ్యా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చులకు ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశంతో రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమిలాల్, దూపటి మల్లయ్య, మండల మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ ఖలీమ్ పాష, గ్రామశాఖ అధ్యక్షులు జాటోత్ మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా విష్ణు

*తిరుమలగిరి 17 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా కందుకూరి విష్ణును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

*నేరేడుగుమ్మ 17 ప్రభాతవార్త*



దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని మాజీ సర్పంచ్ బచ్చాపురం నరసింహ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో గిరిజనుల అభివృద్ధికి దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధిలో బాలు నాయక్ ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. రెండోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన బాలునాయక్‌కు అధిష్టానం గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో తప్పకుండా పూర్తి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం వల్ల తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పుడిప్పుడే స్వేచ్ఛ వాయువును పీల్చుకుంటున్నారని అన్నారు.

# వాసవీ క్లబ్ సమాజానికి చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం

**వాసవి క్లబ్ అధ్యక్షుడు రవికంటి నీలకంఠం**

జమ్మికుంట, ప్రభాత వార్త:



వాసవీ క్లబ్ సమాజానికి చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని వాసవి క్లబ్ అధ్యక్షుడు రవికంటి నీలకంఠం అన్నారు. వాసవి క్లబ్ సభ్యులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో 2017 సంవత్సరంలో 40 మంది సభ్యులతో ప్రారంభమై ప్రస్తుతం 270 మంది సభ్యులతో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ వాసవి క్లబ్ విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. 2023 సంవత్సరంలో వాసవి క్లబ్ సభ్యులు, చందాదారుల సహకారంతో సుమారు 4 లక్షల రూపాయలతో వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ, వసంత పంచమి సందర్భంగా సరస్వతి శిశు మందిర్ లో విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు, బలపాల పంపిణీ, ఉగాది పంచాంగ శ్రవణం, గో సేవ కార్యక్రమం , పండితులకు సన్మానం, స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించారు. ఆబాది జమ్మికుంటలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యం కోసం ప్రింటర్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు రవికంటి నీలకంఠం, ప్రధాన కార్యదర్శి అయిత రమేష్, కోశాధికారి గుడివాడ సతీష్, వాసవి క్లబ్ ప్రారంభ అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్, గాందె ప్రవీణ్, జోనల్ చైర్మన్ గంప సురేందర్, రీజినల్ చైర్మన్ రాజా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హోటల్స్‌లో మద్యం ఏరులై పారుతున్న పట్టించుకుని ఎక్సైజ్ అధికారులు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్**

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని హోటళ్ళల్లో మద్యం ఏరులై పారుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ ఆరోపించారు. సామాన్య ప్రజలు బిర్యాని సెంటర్లు, హోటల్స్ లో వెళ్ళడానికి భయభ్రాంతులకు గురి అవుతున్నారని మద్యం మత్తులో బకరినొకరు కొట్టుకుంటున్నారని, దీనికి పూర్తి బాధ్యత సంబంధించిన ఎక్సైజ్ అధికారులు బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. పర్మిషన్ లేకుండా అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సామాన్య ప్రజలు వెళ్ళేందుకు ఇలాంటి పరిస్థితుల నేపథ్యం జమ్మికుంట పట్టణంలో భయభ్రాంతులకు గురవుతున్నారని ప్రజలు బిర్యాని సెంటర్స్ హోటల్స్‌కి వెళ్ళాలంటే ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. వెంటనే బిర్యాని సెంటర్స్ హోటల్స్ పైన తనిఖీలు నిర్వహించి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధించిన ఎక్సైజ్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామని, లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



# జాతీయ కరాటే పోటీలో సత్తా చాటిన జమ్మికుంట గురుకుల విద్యార్థులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



మూడవ నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే చాంఫియన్ పోటీలు కాజీపేట వాసవి కళ్యాణి మండపంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలుర) జమ్మికుంట కు చెందిన విద్యార్థులు జాతీయ కరాటే పోటీలలో పాల్గొని సత్తా చాటారు. జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని బహుమతులు సాధించిన సిహెచ్ లక్ష్మణ్ 13 సంవత్సరాల విభాగంలో కటాస్ లో గోల్డ్ మెడల్, డి. సాత్విక్ 12 సంవత్సరాల విభాగంలో కటాస్‌లో గోల్డ్ మెడల్, మాట్ల యశ్వంత్ 11 సంవత్సరాల విభాగంలో కటాస్ లో బ్రాంజ్ మెడల్, ములుగూరి యశ్వంత్ 13 సంవత్సరాల విభాగంలో కటాస్ గోల్డ్ మెడల్, టీ. సాయి తేజ 12 సంవత్సరాల విభాగంలో కటాస్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. గెలుపొందిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి. కుమారస్వామి, తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్, ఇంద్రనగర్ సర్పంచ్ కోడిగుటి శారద ప్రవీణ్, గురుకుల పాఠశాల పిఈటి సుమన్, రాజేందర్, జాతీయ కరాటే పోటీలలో పాల్గొని బహుమతులు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ ఎస్‌కె జలీల్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు చందుర్తిలో వికసిత్ భారత్ సంకల్ప్ కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో సోమవారం ఉదయం 9గంటలకు రైతు వేదిక వద్ద వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి గ్రామ సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించడం, పథకాలు అర్హులకు అందేలా చూడటానికి రూపొందించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.

# అంబేద్కర్ గ్రామ యువజన సంఘం అధ్యక్షుడిగా సురేష్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షునిగా దరిపల్లి సురేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గుండేటి సుధాకర్ ఆదివారం తెలిపారు. సుధాకర్ తో సభ్యులకు ఎన్నిక పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, నేతలు తిరుమలేష్, మహేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పద్మశాలి సంఘ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్,కూతురు ఝాన్సీ–సాయికుమార్‌ల వివాహా వేడుకకు ఎంపి అరవింద్‌తో కలిసి నూతన వధువరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి.



# ఉప్పల్ లో కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ఆదివారం తెలంగాణ కార్మిక శాఖ భవన నిర్మాణ కార్మికుల కోసం ఉప్పల్ గ్రామపంచాయతీ ఆవరణలో సిఎస్సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉప్పల్ గ్రామంలో భవనాల నిర్మాణం అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం ఈ ఆరోగ్య శిబిరంలో 50 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని వైద్యులు తెలిపారు. లేబర్ కార్డు కలిగిన వారు లేబర్ కార్డు లేదా ఆధార్ వెంట తీసుకురావాలని సూచించారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పలు గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కార్మికులు సంపూర్ణ ఆరోగ్యవం తులుగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తుమన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు కూలీ పని, తాపీ మేస్త్రీ, ప్లంబర్, కార్పెంటర్, పెయింటర్, వివిధ వర్క్ షాపులలో స్వయంకర్తగా పనిచేస్తున్న, కార్మికులకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ఉప్పల్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 10.30 నుండి సాయంత్రం ఏడు గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పాలకవర్గం, లేబర్ కార్డు కలిగి ఉన్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిపిపిఆర్పీఏ ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్ల దినోత్సవం



జమ్మికుంట, ప్రభాత వార్త:

ఆదివారం టిపిపిఆర్పీఏ జమ్మికుంట యూనిట్ పరిధిలో పెన్షనర్స్ డే సందర్భంగా చాణక్య డిగ్రీ, పిజి కళాశాల జమ్మికుంట నందు అధ్యక్షులు గరిగ చంద్రయ్య అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చందుపట్ల జనార్ధన్ జిల్లా అధ్యక్షులు హాజరైన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పద్ధతిలో పెన్షన్ ఇచ్చుటకు సమ్మతిని తెలిపినందుకు రావాల్సిన మూడే డిఏలను మంజూరు చేస్తామని, పిఆర్‌సి ని కూడా అమలు చేస్తామని హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో 70 సంవత్సరములు పెన్షనర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కట్ట నాగభూషణాచారి తో పాటు చొల్లేటి మల్లారెడ్డి, సుధాకర్, సారభద్ర స్వామి, గంగయ్య, బుచ్చిరాజం, సత్యనారాయణ, హసన్, లక్ష్మయ్య, రామచంద్రం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన యాదాద్రి






**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దేవాలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ ఉత్సవాలు ఈనెల 17వ తారీకు ఆదివారం నుంచి వచ్చేనెల జనవరి 15వ తారీకు వరకు 30 రోజులపాటు ధనుర్మాస ఉత్సవాలు అతి వైభవంగా నిర్వహించబడతాయి. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ఆలయ ముఖ మండపంలోని అమ్మవారిని వేం చేపు చేసి తిరుప్పావై నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు, నల్లందిగల్ లక్ష్మి నరసింహ చార్యులు, ధనుర్మాస విశిష్టతను భక్తులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో, మంగళ నీరాజనాలతో మహిళా భక్తులు, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో ధనుర్మాసం ప్రారంభం కావడంతో యాదాద్రికి భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి ధర్మ దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పట్టగా ప్రత్యేక దర్శనానికి గంట సమయం పట్టినట్టుగా భక్తులు తెలిపారు.

# నల్లగొండ కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ బదిలీ

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:

నల్లగొండ కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ బదిలీ అయ్యారు. నల్లగొండ కలెక్టర్ నుంచి హెల్త్, కుటుంబ సంక్షేమ శాఖ డైరక్టర్‌గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారుల బదిలీలులో భాగంగా జిల్లా కలెక్టర్ బదిలీపై హెల్త్ కుటుంబ సంక్షేమ శాఖ డైరక్టర్‌గా వెళ్తున్నట్లు తెలిసింది. జిల్లా, రాష్ట్ర అధికారులపై బదిలీ వేటు తప్పదని వార్తలు వస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో11 మంది ఐఏఎస్ అధికారులకు స్థానచలనం కలిగింది. నల్లగొండ కలెక్టర్‌గా ఎవరు వస్తారనేది ఆసక్తికరంగా మారింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందే కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ కరీంనగర్ నుండి నల్లగొండ జిల్లాకు కలెక్టర్‌గా వచ్చారు.

# డిసిసిబి చైర్మన్ గొంగిడికి జాతీయస్థాయిలో ఉత్తమ సహకార బ్యాంకు అధ్యక్షుడిగా అవార్డు



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి సహకార రంగంలో చేసిన కృషికి గాను ఉత్తమ అధ్యక్షునిగా అ వా ం ్ ్డ న ్ ు ఇంటలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారు అందించారు. ఇంటలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారు అన్ని రంగాలలో మాదిరిగా సహకార రంగంలో కూడా ఉత్తమ సేవలను అందించిన అధ్యక్షులకు నామినేషన్ తీసుకోగా అందులో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి భారతదేశంలోని సహకార బ్యాంకులలో సహకార రైతాంగానికి అందించిన ఉత్తమ సేవలకు గాను ఇంటలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ న్యూఢిల్లీ ద్వారా ఉత్తమ అధ్యక్షునిగా ఎంపిక చేసి వచ్చే నెల జనవరి 29వ తేదీన న్యూఢిల్లీలో ఉత్తమ అధ్యక్షునిగా అవార్డును అందజేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ ఈ అవార్డు రావడానికి సహకరించిన బ్యాంకు వైస్ చైర్మన్ ఎస్ రెడ్డి దయాకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులకు, నల్లగొండ జిల్లా రైతాంగానికి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులకు, బ్యాంకు సిబ్బందికి తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# నేడు నల్లగొండకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాక



## భారీ ఎత్తున స్వాగతానికి ఏర్పాట్లు

**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** నేడు ఉదయం రాష్ట్రరోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండ పట్టణానికి విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో నల్లగొండ శాసన సభ్యులుగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాష్ట్ర రోడ్డు భవనాలుశాఖ మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారి నల్లగొండ పట్టణానికి విచ్చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మర్రిగూడ బైపాస్ నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాసంలో జిల్లా ప్రజాప్రతినిధులతో సమావేశంలో అవుతారు. అనంతరం ప్రజలను కలుస్తారు. తదనంతరం క్రితం యేడాదిగా కొనసాగుతున్న వరిధాన్యం కొనుగోళ్ళ తీరు, భవిష్యత్‌లో అనుసరించాల్సిన విధానం జిల్లాలోని మున్సిపాలిటీలలో తాగునీటి కల్పనలో జిల్లాలో మిషన్‌భగీరథ ద్వారా అందిస్తున్న మంచినీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు వాటిని పరిష్కరించే మార్గాలు నిరంతర విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించుకున్నట్లు సమాచారం.ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై కలెక్టర్ ఆఫీస్‌లో జిల్లా కలెక్టర్ ఇతర విభాగాల అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించనున్నట్లు తెలిసింది.

# తగ్గుతున్న ఉష్ణోగ్రతలు వణికిస్తున్న చలి



నాగార్జునసాగర్, డిసెంబర్ 17,ప్రభాతవార్త:

రోజు రోజుకి ఉష్ణోగ్రతలు తగ్గుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో పర్యాటకుల రద్దీ కూడా తగ్గు ముఖం పట్టింది. ఉదయం 8 గంటల వరకు దట్టమైన మంచు దుప్పటి కప్పి ఉండడం వలన బయటకు రావాల్సిన ప్రజలు బయటకు రాలేకపోతున్నారు. నిత్యము జరగాల్సిన దినచర్య ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్న పిల్లలు, వృద్దులు బయటకు వెళ్ళలేకపోతున్నారు. దీంతో ఉబ్బసం, జలుబు, జ్వరాలతో అనారోగ్యం పాలవుతున్నారు. సాయంకాలం 7 తర్వాత మార్కెట్‌లో జనసంచారం పూర్తిగా తగ్గిపోతుంది. ఉదయం పూల చిరు వ్యాపార దుకాణాలను ఆలస్యంగా తీస్తున్నారు. డిసెంబర్ మాసం నుండి సాగర్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టడంతో ఇక్కడ ఉన్న అతిధి గృహాలు, హోటల్‌లకు గిరాకులు తగ్గాయని వ్యాపారస్తులు వాపోతున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం చలి ఎక్కువగా ఉన్నదని ప్రజలు వాపోతున్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

## ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య



**మోటకొండూర్ ప్రభాతవార్త :** మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన ఎత్తరి దుర్గయ్య, గండికోట నరసింహులు ఇటీవల ప్రమాదానికి గురికాగా ఇరువురి కుటుంబాలను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ద రామకృష్ణ, బాల్ద సిద్ధులు, రేగు శ్రీనివాస్, మల్కయ్య, కోరటికంటి శ్రీధర్ గౌడ్, బాల్ద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.